
# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 22 డిసెంబర్ 2023 16 పేజీలు


## హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిసిన నిజాంబాద్ ఎంపి అరవింద్



2లో...

# సింగరేణిలో బిఆర్ఎస్ దుకాణం బంద్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** నిన్నటి వరకు గుర్తింపు యూనియన్‌గా వరుస విజయాలతో సింగరేణిలో ఒక ఊపు ఊపిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) ఈ సారి ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు చేసిన ప్రకటన కార్మిక సంఘాలలో, కార్మిక వర్గంలో చర్చనీయాంశంగా మారింది. టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య ఈ సారి 27వ తేదీన జరిగే సింగరేణి ఎన్నికలలో తాము ఎన్నికలలో పోటీ చేయకుండా స్వచ్ఛందంగా విరమించుకుంటున్నట్లు తెలిపారు. అయితే ఈ సందర్భంగా తమ పదవులకు కూడా రాజీనామా చేయడానికి నిర్ణయం తీసుకున్నామని కూడా ప్రధాన కార్యదర్శి తెలిపారు.

16 లో..

ఎన్నికలలో పోటీ నుంచి తప్పుకున్న టిబిజికెఎస్

సంఘం అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రాజీనామా ?

నాయకుల ప్రకటనతో కంగుతిన్న కార్మిక వర్గం

ఊహించని పరిణామాలతో షాక్‌కు గురైన కార్మిక నాయకులు






## 27న సింగరేణి ఎన్నికలు జరపాలని
# హైకోర్టు ఆదేశాలు

కార్మికుల్లో తొలగిన సందిగ్ధం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో 27వ తేదీన గుర్తింపు సంఘం ఎన్నికలు యథావిధిగా నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎనర్జీ సెక్రటరీ ఒక రెండు నెలల సమయం ఇవ్వాలని కోరగా, ఫిర్యాదును స్వీకరించి, 18న కౌంటర్ అఫిడవిట్ వేయాలని హైకోర్టు సూచించింది.

## విద్యుత్‌ను బిఆర్ఎస్ పార్టీ కనిపెట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారు
### అసెంబ్లీలో మంత్రి శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్‌ను బిఆర్ఎస్ పార్టీ వారు కనిపెట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారని 2014కు ముందు కూడ విద్యుత్ రాష్ట్రంలో ఉందని ఆనాటి టిఆర్ఎస్ నాయకుల ఇండ్లకు కూడ కాంగ్రెస్ ప్రభుత ్వం విద్యుత్తును అందించిందని అసెంబ్లీలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో
# ఇద్దరు యువకుల దుర్మరణం

మల్లాపూర్ గ్రామంలో విషదచ్ఛాయలు







**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో విషదచ్ఛాయలు చోటు చేసుకున్నాయి.

# గంజాయి మత్తులో యువత

విచ్చల విడిగా సరఫరా, అమ్మకాలు, వినియోగం

నాడు పట్టణాలకే పరిమితం..

నేడు గ్రామాలకు పాకిన గంజాయి వాడకం

తక్కువ ఖర్చుతో కిక్కు

పాఠశాల, కళాశాలల, విద్యార్థులే లక్ష్యం

డబ్బులకై తల్లిదండ్రులపై దాడులు

2 లో..



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : యువకులు, విద్యార్థులు యుక్త వయస్సులో విద్యాబుద్ధులు నేర్చుకొని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగం పొంది కుటుంబానికి, పట్టణానికి, గ్రామానికి మంచి పేరు తెస్తారని తల్లిదండ్రులు కళలు కంటుంటే వీరు మాత్రం దాని విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు.

# గంజాయి మత్తులో యువత

మొదటి పేజి తురువాయి..

కొందరు విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు బానిసై అఘాయిత్యాలు, దాడులు, ప్రేమ వ్యవహారాలు,తల్లి దండ్రులపై దాడులు జీవితాలను పాడు చేసుకుంటున్నారు.కొందరు రోమియో వేషాలు వేస్తుపాఠశాలలో, కళాశాలలో విద్యార్థినిలను వేదిస్తూ, చోరీలకు పాల్పడుతూ, ఇతరులపై దాడులు, ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వక పోతే దాడులు చేస్తూ జగిత్యాల జిల్లాలో విద్యార్థులు, యువత గంజాయి మత్తులో చిత్తవుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. కొందరు విద్యార్థులు, యువకులు ఎక్కువ గంజాయి తీసుకునే వారు సైకోలుగా మారి అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా, ఇతరులతో ఘర్షణలను పడుతూ కేసుల పాలై కుంటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్‌ల చుట్టు తిప్పుతున్నారు. మద్యపానం సేవిస్తే ఎక్కువ ఖర్చు కాగా గంజాయి తక్కువ ఖర్చుతో మత్తు రావడంతో యువకులు, విద్యార్థులు గంజాయికి ఎక్కువగా బానిసౌతున్నారు. గతంలో జగిత్యాల జిల్లాకు నిర్మల్, ఉట్నూర్,ఖనాపూర్, నిజామాబాద్, అదిలాబాద్, మంచిర్యాల, లక్షేట్‌పేట, బోదన్, కడెం, చిన్న బెల్లాల నుండి బోర్నపల్లి బ్రిడ్జి మీదుగా, తదితర ప్రాంతానుండి ఎక్కువగా గంజయి సరఫరా అవుతుండేది. పోలీసులు గట్టిగా నిఘ పెట్టడంతో మద్యలో కొంత వరకు పరఫరా తగ్గింది. కాగా ఈ మద్య కాలంలో మళ్లి గంజాయి అదే ప్రాంతాల నుండి పరాఫరా ఎక్కువ కావడంతో పట్టణాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించింది. 9 వతరగతి పిల్లల నుండి మోదలు కొని ఇంటర్, డిగ్రి విద్యార్థుల వరకు అనగా 14 నుండి 25 సంవత్సరాల యువకులు గంజాయి మత్తుకు భానిసై విపరీతంగా తాగుతున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాల్టిలు ఉన్నాయి. కాగా పట్టణంలోని ధర్మపురి రోడ్డులోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రి కళాశాల ప్రాంతం, బైపాస్ రోడ్డు, భీరయ్యా గుడి, మిషన్ కౌంపౌండ్, గంజ్ రోడ్, మంచి నీళ్లబావి, తీన్ ఖని, టిఆర్‌నగర్, పెరుకపల్లి, గొల్లపల్లి రోడ్, తాతమ్మగుడి,నర్సింగాపూర్ రోడ్డు, ప్రయివేట్ ఐటిఐ కళాశాల ప్రాంతం, నర్సింగాపూర్, దరూర్‌క్యాంపు, అచ్చుబండ గుడి , లింగంపేట రైల్వే ట్రాక్,కరీంనగర్ రోడ్, నిజామాబాద్ రోడ్ పట్టణ, ఊరి చివరి ప్రాంతాలు, చెట్ల పోదలు ఉన్న ప్రాంతాలలో ఉదయం మద్యహ్నాం, రాత్రి సమయాల్లో ఎక్కువగా అడ్డాలు వేస్తు గంజాయి సేవిస్తున్నారు. కనిపించిన ద్వీచక్ర వాహనాలను దొంగి లించి కొంతదూరం తీసకెల్లడం అక్కడే పడేసి వెల్లడం, కొందరు ఇతర ప్రాంతలకు తరలించి వాహనాలను తక్కువ దరలకు విక్రయించడం జరుగుతుంది. కాగా మంచినిళ్ల భావి ప్రాంతంలో గతంలో ప్రభుత్వ ఎస్సి బాలుర వసతి గృహం ఉండేది. ఆ భవనం గత కొన్ని సంవత్సరాలు కాలిగా ఉండడంతో ఆ పాత భవనంలో యువకులు ఉదయం, మద్యాహ్నాం, రాత్రి సమయాలలో అడ్డాలు వేస్తు గంజాయి సేవిస్తున్నట్లు ఆ ప్రాంత కాలని వాసులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా కరీంనగర్ రోడ్డులోని టిఆర్‌నగర్‌లో అన్ని రకాల వ్యవహారాలు జరుగుతుంటాయి. ఆ ప్రాంతలో 24 గంటలు ఎవరో వస్తుంటారు పోతుంటారు జన సంచారం ఎక్కువగా ఉంటుంది. ఆ ప్రాంతంలో ఎక్కువగా గంజాయి సేవించే వ్యక్తులు ఉన్నరని ఈ ప్రాంతంలో ఎక్కువగా ఘర్షణలు జరుగుతున్నాయని ఈ ప్రాంతంలో పోలీసుల నిఘ ఎక్కువగా ఉండాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.అంతే కాకుండా కొంత కాలం నుండి గ్రామీణ ప్రాంతాలలో కూడ యువత గంజాయి ఎక్కువ సేవిస్తున్నారు. జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్, భీర్‌పూర్, ధర్మపురి, మల్యాల, గొలపల్లి,ఇబ్రహింపట్నం, వెల్కటూర్, కథలాపూర్, రాయికల్, కొడిమ్యాల మల్లాపూర్ జిల్లాలోని అన్ని మండలాల తో పాటు, సారంగాపూర్ మండలంలోని రేచపల్లి,బట్టపెల్లి పోతారం, లక్ష్మిదేవిపల్లి, రంగాపేట, పెంబట్ల కోనాపూర్ పలు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రి సమయంలో ఎక్కువగా గంజాయి సేవిస్తున్నారు. పలు గ్రామాలలో , మండలాల్లో జోరుగా గంజాయి సరఫరా అవుతుండగా యువత దానికి భానిస అవుతున్నారు. యువత గంజాయితో పాటు, మెడికల్ షాపులలో దోరికే వైట్‌నర్, దగ్గు సిరప్‌లు ఎక్కువగా తాగుతున్నట్లు సమాచారం. మొదట విద్యార్థులకు ఉచితంగా త్రాగించి అలవాటు చేస్తారు. అలవాటు అయిన విద్యార్థులు ఇంటి వద్దనుండి డబ్బులు తీసుకోని గంజాయి కొనుక్కొని తనతోపాటు తన మిత్రులకు అలవాటు చేస్తున్నారు.ఒక సారి అలవాడు పడ్డ వ్యక్తి ఆ గంజాయి త్రాగే వరకు తన మనసు తన అదీనంలో ఉండదు. దీంతో ఇంట్లో ,బయట ఘర్షణలు పడుతుంటారు. కొందరి ఇళ్లలో తన తండ్రి దుభాయి, గల్ఫ్ దేశాలలో ఉండగా ఇంట్లో ఎదో ఒక అబద్దాలు చేపుతూడబ్బులు ఇంటి నుండి తీసుకేల్తు గంజాయి కొనుగోలు చేస్తు జల్సాలకు అలవాటు పడుతున్నారు. అంతే కాకుండా ఉదయం నుండి యువకులు గంజాయి సేవించి ఉండడంతో రోడ్డు పై వేల్లుచున్న వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్థించడం,ఘర్షనలకు పాల్పడడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు పేర్కొంటున్నారు. వారి వారి ఇండ్లలోకి రాత్రి 12, నుండి 2 గంటల మద్య వెల్లడం జరుగుతుంది. ఇంట్లో మందలిస్తే ఘర్షణలు చేయడం తల్లిదండ్రులపై దాడులు చేయడం, కర్రలతో, రాడ్లతో దాడి చేయడం జరుగుతుంది, అడిగిన కాడికి డబ్బులు ఇవ్వాలి లేదా దాడి చేయడం లేదా అత్మహత్య చేసుకుంటానని బెదిరించడం జరుగుతుంది. దీంతో చేసేది తల్లి దడ్రులు డబ్బులు ఇవ్వవలసి వస్తుంది. గంజాయి సేవించి కొన్ని ప్రాంతాలలో కళాశాలలకు వెల్లడంతో విద్యార్థినులను భయాందోళనకు గురిచేస్తున్నట్లు సమాచారం. విద్యార్థినిలు ప్రదానోపాధ్యాయులకు, కళాశాల ప్రిన్సిపల్స్‌కు, తల్లిదండ్రులకు, చెప్పలేక మదన పడుతూ భయాందోళనకు గురువుతున్నట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాలలో మామిడి తోటలలో విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం. గతంలో కంటే నేడు జగిత్యాల జిల్లాలో సరఫరా, వాడకం కొంత మేర తగ్గినప్పటికి ఇంక కోన్ని ప్రాంతాలలో యదేచ్చగా సాగుతుందని దానిని కూడ కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు. రాష్ట్రంలో యువత మత్తు పదార్థాలకు భానికస కావద్దని, భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని , నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటిని పూర్తి స్థాయిలో కట్టడి చేయాలని రాష్ట్రంలో మత్తు పదార్థలు సరఫరా, క్రయ, విక్రయాలు జరుగకుండా కట్టడి చేయాలని పోలీస్ ఉన్నతదికారులకు ఆదేశాలు జారిచేసిన విషయం తెలిసిందె. గంజాయి సరఫరా ఇతర ప్రాంతాలనుండి విచ్చల విడిగా సరఫరా అవుతు,క్రయ విక్రయాలు ఇంత జరుగుతున్న పోలీసులకు విషయం తేలిసే జరుగుతుందని పలువురు అరోపిస్తున్నారు. నిఘ వ్యవస్థ,పోలీసు వ్యవస్థ ఎందుకు అరికట్టలేక పోతుందని పలువురు విమర్షిస్తున్నారు. గంజాయి మత్తుకు బానిసైన యువత వారి భవిష్యత్తు సర్వనాసనౌ అవుతుందని దీనిపై ఎందుకు గట్టి చర్యలు తీసుకోవడం లేదని అనేక మంది అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంజాయికి భానిసైన యువకులు జీవితాలు వ్యర్థం అవుతున్నాయని, వారి కుటుంభాలు అస్థవ్యస్తం అవుతున్నాయని, గంజాయి అలవాటు పడ్డ యువకులు కొదరు మృతి చెందగా, కొందరు పిచ్చివాల్లు అవుతున్నారని వారి వారి కుటుంబాలు దుక్కసాగరంలో మునుగుతున్నాయి. ఇప్పటికైన పోలీసు, సంభందిత అధికారలు ఇతర ప్రాంతాలనుండి జగిత్యాల జిల్లాకు సరఫరా అవుతున్న గంజాయిని అరికట్టాలని, జిల్లాలో క్రయ, విక్రయాలు జరుపుతున్నా వ్యక్తులపై చట్ట ప్రకారం గట్టి చర్యలు తీసుకోని యువతను, వారి కుటుంబాలను కాపాడాలని కోరుతున్నారు.

## హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిసిన

# నిజాంబాద్ ఎంపి ధర్మపురి అరవింద్



మొదటి పేజి తురువాయి..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను గురువారం న్యూఢిల్లీలో నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్‌లోని 7 నియోజకవర్గాల్లో బిజెపికి వచ్చిన ఓట్లను పరిశీలించారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌తో దాదాపు సమానంగా బిజెపికి ఓట్లు వచ్చాయని వ్యాఖ్యానించారు. తెలంగాణకు సంబంధించిన ఇతర విషయాలపై కూడా చర్చించినట్లు పేర్కొన్నారు.

## విద్యుత్‌ను బిఆర్‌ఎస్ పార్టీ

# కనిపెట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారు

**- అసెంబ్లీలో మంత్రి శ్రీధర్‌బాబు**



మంథని - ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యుత్‌ను బిఆర్‌ఎస్ పార్టీ వారు కనిపెట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారని 2014కు ముందు కూడ విద్యుత్ రాష్ట్రంలో ఉందని ఆనాటి టిఆర్‌ఎస్ నాయకుల ఇండ్లకు కూడ కాంగ్రెస్ ప్రభుత వ్ం విద్యుత్తును అందించిందని అసెంబ్లీలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం అసెంబ్లీలో విద్యుత్ అంశంపైన జరుగుతున్న స్వల ్పకాలిక చర్చ సందర్బంగా బిఆర్‌ఎస్ నాయకులు విద్యుత్‌ను రాష్ట్రంలోకి తీసుకవచ్చింది తామే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఈ పద్దతిని మార్చుకోవాలన్నారు. 2014కు ముందు కూడ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బిఆర్‌ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమిలేదని చెపు ్పకోవటమే ఎక్కువ ఉందన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను అందించటంతో పాటు రైతులకు సాగునీరు అవసరమున్నంత వరకు అందిస్తామని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం



మొదటి పేజి తురువాయి..





ఈమేరకు మల్లాపూర్‌గ్రామానికి చెందిన కూతురు నాగేష్ (21), పడిదం హరిష్ (19) ఇద్దరు యువకులు మల్లాపూర్ నుండి కరీంనగర్‌వెళ్తుండగా చొప్పదండి పట్టణ శివారులో ఉన్న సిద్దార్థ ఉన్నత పాఠశాల సమీపంలో ప్రధాన రహదారిపై కరీంనగర్ నుండి ధర్మారం వైపు వెళ్తున్న క్రెటా కారు అతి వేగంగా వచ్చి పల్సర్ పై వస్తున్న కూతురు నాగేష్, పడిదం హరిష్‌లకు డీకోట్టడంతో వారు వాహనంపై నుంచి ఎగిరిపడి అక్కడికక్కడే మృతిచెందినట్లు సమాచారం. కారు నడుపుతున్న వ్యక్తి ఎం.డి. గౌస్ అదిలాబాద్‌కు చెందినవాడని బస్సును ఒవర్‌టెక్ చేసే క్రమంలో రంగురూట్‌లో వచ్చి మృతుల పల్సర్ బైక్‌ను డీకోట్టినట్లు తెలుస్తుంది. కూతురు నాగేష్ బైక్ నడుపుతుండగా పడిదం హరిష్ వేనుకాల కూర్చున్నారు. వీరిద్దరు ఎగిరి దూరంగా పడడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. వీరిలో నాగేష్ కరీంనగర్‌లోని ఒక సెల్‌పాయింట్‌లో పనిచేస్తున్నట్లు సమాచారం. నాగేష్‌కు తల్లిదండ్రులు లేరు అని తెలిసింది. సంఘటన స్థలానికి ఎస్సై ఉపేంద్రచారి సిబ్బంది వెళ్లి మృతులను కరీంనగర్ పోస్టుమార్టంకు తరలించినట్లు సమాచారం.

# సైన్స్ ఫెయిర్‌లో ఏకశిల విద్యార్ధుల ప్రతిభ

**హసన్ పర్తి ప్రభాతవార్త:**

వరంగల్‌లో నిర్వహించిన స్థాయి అటల్ టింకరింగ్ సైన్స్ ఎగ్జిబిట్స్ ఫెస్ట్ 2023-24 రాష్ట్ర స్థాయి పోటీల్లో ఏకశిలా పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అయినవోలు మండలంలోని ఖమ్మం హైవేలో గల ఏకశిలా పాఠశాల సిబిఎస్ఈ, స్టేట్ సిలబస్ విద్యార్థులు సీనియర్ విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటు చేసిన అభి పాఠశాల చైర్మన్ డాక్టర్ గౌర తిరుపతిరెడ్డి హాజరై విద్యార్థులను సన్మాని ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణంలో గాలి ఎలాగైతే వ్యాపించి ఉందో అదేవిధంగా మానవ జీవితంలో సైన్స్ అలా విస్తరించే ఉందని తెలిపారు. నేడు సైన్స్ టెక్నా లజీతో మానవ జీవితాలు ముడిపడి ఉన్నాయని, టెక్నాలజీ లేకుండా అభివృద్ధిని ఊహించలేమని గుర్తు చేశాడు. పూర్వకాలంలో ఎంతో మంది శాస్త్రవేత్తలు అనేక పరికరాలను కనుగోని భావితరాలకు బాటలు వేశారని, వారి బాటలో నడుస్తూ యువతరం టెక్నాలజీలో ఉన్నతంగా రాణించాలని విద్యార్థులకు సూచించాడు. ఆటోమేటిక్ ఛార్జింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ వెహికాల్స్ అనే థీమ్‌తో 9వ తరగతికి చెందిన డీ.సహస్ర, వి.సౌమ్య బహుమతులను సాధించారని తెలిపారు. విద్యార్థులకు సైన్స్ గైడ్ రమేష్ ఎంతో ప్రోత్సాహం ఇచ్చాడని తెలిపారు. అదేవిధంగా అరుణ్, రమేష్, నరసయ్య, నరేష్, అమర్నాథ్ తదితరులు అభినందనీయులని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

జమ్మికుంట, ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ రాజ్యసభ చైర్మన్, ఉప రాష్ట్రపతి జగదీష్ దినకర్ ని కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు సభా మర్యాదలను ఉల్లంఘించి మాట్లాడడాన్ని నిరసిస్తూ గురువారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జీడి మల్లేష్, పల్లపు రవి, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, రాజేష్ ఠాగూర్, కైలాసకోటి గణేష్, రాకేష్ ఠాగూర్, దేవులపల్లి నవీన్, ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై మున్సిపాలిటీ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం..

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులు, పూర్తయిన పనుల బిల్లుల చెల్లింపులపై 9 అంశములను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు తో పాటు వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, వార్డు కౌన్సిలర్లు, కమీషనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏఈ వరుణ్, టిపిఓ శ్రీధర్ తో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల నల్ల బ్యాడ్జిలతో నిరసన

నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త



బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, బిజెపి రూరల్ ప్రధాన కార్యదర్శి వెంకన్న ఆధ్వర్యంలో గురువారం నర్సంపేట వరంగల్ రోడ్డు మూల అమరవీరుల స్తూపం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాల్నే జగన్ మాట్లాడుతూ వ్యక్తులు దూసుకొచ్చి బాష్ప వాయువు ప్రయోగించి అందరినీ గందరగోళానికి సృష్టించడానికి కారణమైనారు ముఖ్యంగా దీని వెనక ఇండియా కూటమి మరియు రాహుల "గాంధీ ప్రమేయం ఉందని తెలిసింది. 2024 జరిగే సాధారణ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 3వ సారి భారీ మెజార్టీతో అధికారం చేజిక్కుకుంటుందని జీర్ణించుకోలేక బిజెపి పార్టీని అప్రతిష్ట పాలు చేయాలని ప్రతిపక్షం వారు కుట్ర పని ఇలాంటి గోరాలకు పాల్పడుతున్నారని అదేవిధంగా ఉపరాష్ట్రపతి కూడా అగౌరపరిచారని వెంటనే ఇండియా కూటమి సభ్యులు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో దేశ ప్రజల ఆగ్రహానికి గురి అవుతారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడోసారి గెలుపు తధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డపెల్లి నరసింహారావులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, వరంగల్ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, యువ మోర్చా నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట యువ మోర్చా పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక లో ఎమ్మెల్యే పాడి జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో గురువారం మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి 38వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవా రెడ్డి, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ భాను చందర్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నేతలు స్వీట్లు పంపిణీ చేశారు.

## జగిత్యాల బ్రాహ్మణవాడలో చోరీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





జగిత్యాల బ్రాహ్మణవాడలో తాళాలు వేసి ఉన్న ఇళ్లలో దొంగలు చోరికి పాల్పడ్డారు. జగిత్యాల బ్రహ్మణవాడలో దొంగలు హల్‌చల్ చేశారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లలో చోరికి పాల్పడ్డారు. ఇంట్లో బీరువాల్లో ఉన్న మూడున్నర తులాల బంగారం, సిసి కెమెరాలు సైతం ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న ఫింగర్ ప్రింట్ సిఐ రాజు ఆధారాలను పరిశీలించారు. పట్టణ సిఐ నటేష్, పోలీసులు సమీపంలో ఉన్న సిసి ఫుటేజిల ఆధారంగా విచారణ జరుపుతున్నారు.

## మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

నర్సంపేట మున్సి పాలిటీ 18వ వార్డుకు చెందిన కీ.శే. అపరాధపు వెంకటమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి బుధవారం హైదరాబాద్ కిమ్స్ హాస్పటల్‌లో మరణించగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయకుమార్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపిటిసి కాటా ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మెరుగు సాంబయ్య, గాజుల రమేష్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు పంబి వంశీ, దూడల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## పోతిరెడ్డిపల్లిలో యువకుని ఆత్మహత్య

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూలం శ్యామ్ (27) గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతూ ఉండేవాడని, దానికి తోడు ఇటీవల కామెర్ల వ్యాధీ తోడు కావడం, దీంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆమె పేర్కొంది. తల్లి సుగునక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆసిఫ్ గురువారం తెలిపారు.

## కార్మికుల పక్షాన రాజీలేని వైఖరితో పోరాడే విప్లవ కార్మిక సంఘాల ఐక్యకూటమిని ఆశీర్వదించండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల పక్షాన రాజీలే వైఖరితో పోరాడే విప్లవ కార్మిక సంఘాల ఐక్యకూటమిని ఈ నెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఎఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎం.రాయమల్లు, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.నరేష్, ఐఐఎఫ్‌టిఐయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా వర్క్‌షాప్‌లో జిఎల్‌బికెఎస్, టిఎల్‌జిబికెఎస్, ఎస్‌జిఎల్‌బికెఎస్ నాయకులు ఈసంపల్లి రాజేందర్, బందు అశోక్, బి.యాకయ్యల అధ్యక్షతన గురువారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత గుర్తింపు కార్మిక సంఘం, జాతీయ సంఘాలు ఈ నెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో తమను గెలిపించాలని కార్మికుల వద్ద వస్తున్న ఆ సంఘాలను సింగరేణి సంస్థ పరిరక్షణకు, కార్మికుల హక్కుల రక్షణ వారు చేసిన కృషి ఏమిటో ప్రశ్నించాలని, నిలదీయాలని కోరారు. నిరంతరం కార్మికుల వెన్నంటే ఉండే విప్లవ కార్మిక సంఘాలను ఈ సారి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూడు విప్లవ కార్మిక సంఘాల నాయకులు ప్రసాద్, సంపత్‌తోపాటు తదితరులున్నారు.

## రాహుల్ గాంధీ తీరును వ్యతిరేకిస్తూ నిరసన

వేములవాడ, ప్రభాతవార్త.

భారత ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీష్ ధనఖర్ పట్ల అమర్యాదగా, అసభ్యంగా ప్రవర్తించిన రాహుల్ గాంధీ తీరును వ్యతిరేకిస్తూ వేములవాడ పట్టణ తెలంగాణ చౌక్ వద్ద బిజెపి నాయకులు గురువారం నిరసన చేపట్టారు. రాజ్యాంగ బద్ధమైన హోదాలో ఉన్న ఉప రాష్ట్రపతిని అవమానించిన రాహుల్ గాంధీ వైఖరికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, ఇకనైనా తన వ్యవహార శైలిని మార్చుకొని, చేసిన తప్పుకు ఉప రాష్ట్రపతికి క్షమాపణలు చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు, 20వ వార్డు కౌన్సెలర్ రేగుల సంతోష్‌బాబు, రూరల్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, పిన్నింటి హనుమండ్లు, గుడిసె మనోజ్, బిళ్ళ క్రిష్ణ, సగ్గు రాహుల్, తేజ గౌడ్, అన్నం నర్సయ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలున్నారు.



# రామగుండంలో పవర్ స్టేషన్‌ను పునరుద్ధరణ చేయండి

**- సహజ వనరులున్న దగ్గర 2000 మెగవాట్ల కేంద్రం ప్రారంభించండి**
**- అసెంబ్లీలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సహజ వనరులు పుష్కలంగా ఉన్న రామగుండంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ప్రారంభించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ రాష్ట్ర అసెంబ్లీలో కోరారు. గురువారం జరిగిన శాసన సభలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. దక్షిణ భారత దేశానికి వెలుగులు పంచుతున్న రామగుండంలో మరో పవర్ స్టేషన్ ప్రారంభించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర శాసన సభలో విద్యుత్‌పై జరిగిన చర్చ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే సభాపతి నుంచి అనుమతి పొంది మక్కాన్‌సింగ్ మాట్లాడారు. నిజాం కాలం నాడు నిర్మించిన బి పవర్ స్టేషన్‌ను మరమ్మ త్తులు చేసి ప్రస్తుతం 2000 మెగవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగిన క్రిటికల్ యూనిట్ ప్రారంభించాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పాలనలో మాంచెస్టర్ సిటీ ఆఫ్ ఇండియా రామగుండం మసక బారిందని అన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో బంగారు తెలంగాణ అని పేరు చెప్పి రామగుండాన్ని బూడిద గడ్డగా మార్చారని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులను విమర్శించారు. ఇవాళ రామగుండం ప్రాంత ప్రజలందరి ప్రగాఢమైన కోరిక ఏంటంటే జెన్‌కో పవర్ ప్లాంట్‌ను విస్మరించాలని, ఇక్కడే వందల ఎకరాల భూములు ఉన్నాయని, నీరు ఉందని, బొగ్గు, వనరులున్నాయని, కరెంట్ తయారీకి కావాల్సిన వసతులన్ని ఇక్కడే ఉండగా, ఎక్కడో సుదూర ప్రాంతంలో అందనంత ఎత్తుకు ఉన్నటువంటి భూముల ధరలతో నీరు లేకున్న, బొగ్గు లేకున్న యాదాద్రిలో పవర్ ప్లాంట్‌ను నిర్మించిన నేడు ఆర్థిక భారంతో సతమతమవుతున్న సందర్భంలో రామగుండంలో అన్ని సౌకర్యాలు ఉండగా, కూడా గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో నేడు పూర్తి అంధకారంతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులను గమనిస్తు న్నామని అన్నారు. నేడు అసెంబ్లీ సాక్షిగా రామగుండం పారిశ్రామిక ప్రాంత సమస్యపై గళమెత్తి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ స్పీకర్ ద్వారా డిప్యూటీ సిఎం, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్కకు ఈ సందర్భంగా తెలిపారు. త్వరలోనే రామగుండం ప్రాంతంలో సుమారు 2000 మెగవాట్లతో నూతన ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తే మళ్లీ రామగుండం ప్రాంతానికి పునర్ వైభవం వస్తుందని, అలాగే అక్కడున్నటువంటి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని ఈ సందర్భంగా సభాముఖంగా సభాపతి ద్వారా ఇంధన శాఖ మంత్రికి శాసన సభలో మక్కాన్‌సింగ్ తెలిపారు.

## శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో మహా అన్నదాతలకు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీజ్ఞానసరస్వతీ, శనేశ్వర, శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం అయ్యప్ప జాతరలో మహా అన్నప్రసాద వితరణకు క్వింటాల్ బియ్యం ఇస్తున దాతలందరికీ శ్రీఅయ్యప్ప స్వామి ఆలయ అడ్‌హక్ కమిటీ పక్షాన ఘనంగా సన్మానించారుద. ఈ సందర్భంగా ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణగురుస్వామి మాట్లాడుతూ ఆలయ ప్రతిష్టను, ఆలయ ప్రతిష్టింప చేసిన రోజు నుండి ఈ రోజు వరకు ఏ విధంగా ఆలయం అభివృద్ధి బాటలో నడిచిన విషయాలను, ప్రతి సంవత్సరం ఆలయ అభివృద్ధిలో ప్రత్యేక పాత్రను పోషిస్తున్న దాతలకు అయ్యప్పస్వామి ఆశీస్సులుండాలన్నారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అడ్‌హక్ కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యులు, స్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాత్రేయ స్వామి పారాయణ మహాయజ్ఞం ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంలో శ్రీదత్తాత్రేయ పారాయణ మహాయజ్ఞం గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలో పారాయణం మొదటిరోజు గణపతిపూజ, పుణ్యాహవచనం, గోపూ కంకణదారణ, అష్టోత్తర శతకలశ స్థాపన, అనఘాష్టమీ వ్రతం, దత్తాత్రేయ స్వామి విశేష అభిషేకం, దత్తహోమం నిర్వహించారు. ఈ దత్తాత్రేయ పారాయణంలో సుమారు 108మంది భక్తులు పాల్గొని పారాయణం చేయగా, పారాయణ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వినయ్‌శర్మ మాట్లాడుతూ దత్తాత్రేయ స్వామి అందరికీ ఆది గురవని, ఈ పారాయణం చేయడంతో జీవతాలు వెలుగులు నింపుతాయన్నారు. శ్రద్ధగా వారం రోజుల పాటూ పారాయణం చేస్తూ నిత్యజీవితంలో కూడా ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ అనూష, నిర్వాహకులు రజినీకాంత్, రంజిత్, చిదురాల భూమయ్య, విద్యాసాగర్, కోటగిరి నాగభూషణం, అర్చకులు రమేష్‌శర్మలతో పాటూ పలువురు అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డ్రెస్‌ల పంపిణీ

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో చిట్నేని మాధవి వెంకటేశ్వర్ రావుల గురువు శ్రీ శివ నందమూర్తి జన్మదినం సందర్భంగా వారి ట్రస్ట్ ద్వారా డ్రెస్సులను అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ విద్యా సాగర్ రావు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 12 మంది చిన్నారి విద్యార్థులకు డ్రెస్సులను అందజేయగా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు, ఆ డ్రెస్సులను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలోకూడా గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడంతోపాటు నిరుపేద యువతుల వివాహాలకు పుస్తె మట్టెలు, నిత్యవసర సరుకులు, చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తూ ఎంతో అండగా ట్రస్ట్ నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి ఎల్లం, మాజీ సర్పంచ్ దేవయ్య, స్కూల్ చైర్మన్ చలివేరి స్వామి, మాధవ రెడ్డి, బాపు రెడ్డి, అమర్, సతీష్, బాల్ రెడ్డి, పోచయ్య, లింగం, కొమురయ్య, ప్రధానోపాధ్యాయులు రాజన్న, టీచర్‌లు, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు గురువుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ట్రస్ట్ యాజమానికి ధన్యవాదాలు తెలిపారు.



# కోరుట్ల వార్త



## నిరసన తెలిపిన బీజేపీ నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త



ఉపరాష్ట్రపతిని అవమానించిన ఇండియా కూటమి ఎంపీ తీరుకు నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో స్థానిక కార్గిల్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశానికి చిరకాలం పాటూ పాలించిన పార్టీ రాజ్యసభ చైర్మెన్ వ్యవస్థను దారుణంగా అవమానించడం సిగ్గు చేపట్టన్నారు. విపక్ష సభ్యులు తమ ప్రవర్తనతో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థను దారుణంగా హేళన చేశారని మండిపడాడరు. ఈచర్యతో విపక్ష ఇండియా కూటమి సంస్కార రాహిత్యం అట్టడుగుకు దిగజారిందన్నారు. ప్రజాస్వామిక విలువల పరిరక్షకుడినని చెప్పుకునే రాహుల్ తీరు ప్రజాస్వామ్యానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజలకు, దేశానికి సిగ్గు చేటంటూ అని ఆక్షేపించారన్నారు. భారత ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మెన్ జగదీశ్ దన్ఖడ్‌ను అనుమానించిన త్రుణమూల్ కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుగంటి శ్రీనివాస్, పీసరి నర్సయ్య, ఇందూరి తిరుమలవాసు, సుదవేనిమహేష్, ఆకుల రంజిత్,. విజయ్, ధనుంజయ్, వెంకటేష్, రాజేందర్, సాయిచంద్, రాజేందర్, నారాయణరెడ్డి, అశోక్, శ్రీనివాస్, ఓంప్రకాశ్, ఆంజనేయులు, గంగాధర్, సంతోష్, నరేష్, శ్రవణ్, తాహీర్, శ్రీను, సాయికుమార్, నగేష్, రాజశేఖర్, దుర్గాప్రసాద్, రమణ, చాంద్‌పాషా, గోపాల్, శంకర్‌లు పాల్గొన్నారు.

### కథలాపూర్‌లో....

కథలాపూర్: రాజ్యాంగ బద్ధంగా పదవులు స్వీకరించిన ఉప రాష్ట్రపతిపై ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగ్ర విజయ్‌రావు, రాచమడుగు, వెంకటేశ్వర్‌రావు, మారుతి, ప్రతాప్, ప్రవీణ్, మహేష్, గణేష్, సత్యం, మీన్‌రెడ్డి, నవీన్, ప్రణీత్‌గౌడ్, రణదీర్, లింగారెడ్డి, రాజాగౌడ్, ప్రమోద్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అట్లాస్ బుక్‌ల అందజేత

రాయికల్, ప్రభాతవార్త

మండలంలోని రామాజీపేట్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన దుగ్యాల శ్రీనివాస్‌రావు పెన్నులు, రాయల్ అట్లాస్‌బుక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ మాట్లాడుతూ పాఠశాలకు దాతల సహకారం మరువలేనిదని, అభినందనీయమన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, జాతీయ భావాలు కలిగిన దేశం గర్వించే విధంగా ఉత్తమ పౌరులుగా ఎదుగాలని దాతలు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యూటీఈపీటీ జిల్లా కార్యదర్శి వేల్పుల స్వామి, తెనుగు రమేష్, సతీష్‌కుమార్ అంజుంబేగం, ప్రతాప్‌రెడ్డి, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# అనియత విద్య బోధకులకు ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలి

**సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించిన సమ్మిరెడ్డి**
**త్వరలో పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించిన సిఎం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అనియత విద్యలో ఏలుగా పనిచేసిన బోధకులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనియత విద్యా బోధకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేతిపల్లి సమ్మిరెడ్డి కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఇసాంద్రబంగా సమ్మిరెడ్డి విద్యాశాఖ, ఇతర శాఖలలో రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, లైబ్రేరియన్, గురుకులాలు, అటెండర్ తదితర పోస్టులలో వయోపరిమితి లేకుండా ఉద్యోగ నియామకాలు చేసి కుటుంబాలను ఆదుకోవాలని సమ్మిరెడ్డి సిఎంను కోరారు. అనియత విద్య బోధకులుగా దాదాపు 25 ఏళ్ల నుంచి పనిచేస్తున్నట్లు వారు వెల్లడించారు. టెన్త్ ఇంటర్ డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేట్‌లు ఉన్నారని వారంతా కూడా అనియత విద్య బోధకులుగా తమ కుటుంబాలను పోషించుకున్నట్లు తెలిపారు. గతంలో అనియత విద్యాబోధకులకు వివిధ శాఖల ఉద్యోగ అవకాశాలు కల్పించాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కూడా అనియత విద్యాబోధకుల సంఘంనాయకులు కె.సమ్మిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా కలిసి తమకు న్యాయం చేయాలని విన్నవించారు. అనియత విద్యా బోధకుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిశీలించాలని కూడా సంబంధిత సెక్షన్‌కు సిఎం ఆదేశించారని సమ్మిరెడ్డి తెలిపారు. 2007లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిని ఈ విషయమై కలిసిన సందర్భంలో ప్రస్తుత రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ఉన్నారని వివరించారు.

# జగిత్యాల వార్త

## సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికెట్ అడ్వైజరీ ప్యానెల్ మెంబర్‌గా కొక్కు గంగాధర్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన కొక్కు గంగాధర్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేట్ అడ్వైజరీ ప్యానెల్ మెంబర్‌గా నియామకం అయ్యారు. హైదరాబాద్ రీజియన్‌లోని సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన ఈ నియామకపత్రాన్ని కొక్కు గంగాధర్ గురువారం అందుకున్నారు. రెండు సంవత్సరాల కాలం పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ఆ నియామకపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొక్కు గంగాధర్‌ను పలువురు ప్రముఖులు,బంధు మిత్రులు అభినందించారు. తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి,స్వయంగా కొక్కు గంగాధర్‌కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# శ్రీరామ అక్షింతలతో రామ భక్తులు శోభాయాత్రకు అపూర్వ స్వాగతం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

శ్రీరామ జన్మభూమి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు జగిత్యాల పట్టణంలో అపూర్వ స్వాగతం లభించింది. పట్టణంలోని గీత గ్రంథాలయ నుండి అక్షింతలను విద్యానగర్ రామాలయానికి తరలించారు. అత్యంత భక్తిశ్రద్దలతో అక్షింతల కలశాలను తలపైన పెట్టుకొని శ్రీరామ నామ సంకీర్తనలతో పట్టణంలో ఊరేగించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కోలాటాలు,భజనలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోని కోట్లాది హిందువుల కలలను సాకారం చేస్తూ శ్రీరామ జన్మభూమి అయోధ్యలో భవ్యమైన ఆలయ నిర్మాణం పూర్తయి జనవరి 22వ మందిరం ప్రారంభం అవుతున్న సందర్భంగా 22వ తారీఖు నాడు ప్రాణ ప్రతిష్ట సమయంలో ప్రతి ఇంటిలో అందరూ పూజ చేసుకోవాలని ప్రతి దేవాలయంలో ఘంటానాదం చేయాలని సాయంత్రం ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించాలని తెలిపారు. అక్షింతలు జనవరి ఒకటవ తారీఖు నుండి 15వ తారీఖు వరకుప్రతి ఒక్కరికి గడపగడపకు అందిస్తామని వాటిని ఎలా ఉపయోగించుకోవాలని ప్రతి ఇంటికి గడపగడపకు తిరిగి చెబుతామని తెలిపారు. ఈ సందర్భంగా అయోధ్య నుండి వచ్చిన అక్షింతలతో పాటు ఆహ్వానపత్రాలు, శ్రీరాముల చిత్రపటాన్ని ప్రతి ఇంటింటికి అందించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్‌వారి ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ వారు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా ప్రచారక్ బుర్ర లోకేష్, జి.భీమనాతి



శంకర్, ఆకుతోట శ్రీనివాస్, ఎన్నమనేని అశోక్‌రావు, మండలలోజు రాజేంద్రప్రసాద్, గుండేటి రాజు, ఇతర స్వయం సేవకులు విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు మామిడాల రాములు, గాజోజు సంతోష్, జిట్టవేణి అరుణ్, ఇతర కార్యకర్తలు వివిధ క్షేత్రాలు బీరెల్లి స్వప్న, వీరబత్తిని కౌసల్య గాజోజు, వర్షిని, ఇతర మహిళలు హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్‌లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




బుధవారం శాతవాహన విశ్వ విద్యాలయంలో జరిగిన అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో స్థానిక జగిత్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు 4 స్థానాల్లో తమ ప్రతిభను కనబరిచారు. ఏ.కీర్తి 20 కిమీ రేస్‌వాక్ పందెంలో ప్రథమ స్థానంలో నిలిచింది. 200 మీ.పరుగు పందెంలో ఎం.స్వాతికాంజలి తృతీయ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.గోలి శ్రీలత, ఫిజికల్ డైరెక్టర్ డా.హరీరామ్‌లావుడియా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ స్థానంలో గెలుపొందిన ఎ.కీర్తి అంతర్ విశ్వవిద్యాలయాలకు జరిగే పోటీల్లో పాల్గొనుందని వారు తెలిపారు. ఈ విద్యార్థినుల ప్రతిభకు వైస్ ప్రిన్సిపల్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలి

మల్యాల, ప్రభాత వార్త:



ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని హేతుబద్ధంగా సవరించాల్సి ఉందని ధర్మ సమాజ్ పార్టీ మల్యాల మండల శాఖ నాయకులు అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలతో కూడిన వినతి పత్రాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ గురువారం మల్యాల తహశీల్దార్ మునీందర్ కి వినతి పత్రం అందజేశారు. బస్సులో మహిళ ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలని, నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళా ఉద్యోగస్తులకు ఉచిత ప్రయాణాన్ని వర్తింప చేయకూడదని, ఉచిత ప్రయాణం ప్రభావం ఆటోకార్మికుల పై పడి తద్వారా ఆటో కార్మికులకు తీవ్ర నష్టానికి గురవుతున్నారని, ఈ నష్టాన్ని భరించడానికి ఆటో నడిపే కార్మికుడికి నెలకు రూ. 3వేల చొప్పున ఆర్థిక సహకారం అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఉపేంద్ర, అజయ్, ప్రశాంత్, శివ, ప్రమోద్, ప్రణయ్ పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో భారత్ వికసిత్ సంకల్ప యాత్ర

**-కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రదర్శన**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం భారత్ వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అక్కపల్లి స్వరూప రాజనర్సింహరెడ్డి అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై అవగాహన చేశారు. మండలానికి చెందిన పలు శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై వీడియో ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీఓ రాజశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజలతో పాటు వికసిత్ సంకల్ప యాత్ర నిర్వాహకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అంగన్‌వాడి టీచర్లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులకు గిఫ్ట్ ప్యాక్‌ల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముత్తారం మండలంలోని క్రైస్తవ సోదరులకు వచ్చిన గిఫ్ట్ ప్యాక్‌లను ముత్తారం ఎంపిడిఓ కార్యాలయంలో మండల ప్రజాప్రతినిధులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, తహశీల్దార్ రాజేశ్వరి, సర్పంచ్‌లు వేల్పూరి సంపత్ రావు, మేడగోని సతీష్ గౌడ్, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి తదితరులున్నారు.



# నేడు క్రిస్మస్ దుస్తుల పంపిణి

**- మండల తహసీల్దార్ జక్కని నరేందర్**

చొప్పదండి ప్రభాతవార్త:

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రిస్మస్ సోదరులకు ప్రభుత్వం నుండి దుస్తులను పంపిణీ చేస్తున్నట్లు క్రిస్మస్ సెలబ్రేషన్ ఆర్గనైజేషన్ కమిటి చొప్పదండి నియోజక వర్గం, మండల తహసీల్దార్ జక్కని నరేందర్ తెలిపారు. ఈ మేరకు ఈనెల 22 న శుక్రవారం సాయంత్రం 6 గంటలకు గంగాధర ఎక్స్ రోడ్డులోని వి.ఏ.ఎస్. గార్డెన్‌లో దుస్తుల పంపిణీతోపాటు విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన క్రిస్టియన్ సోదర సోదరీమణులు అందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# రాష్ట్రపతిని అవమానిపరిచిన ఇండియా కూటమి ఎంపిల తీరుపై బిజెపి నిరసన

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రపతిని అవమానించిన ఇండియా కూటమి ఎంపిల తీరుపై బిజెపి శ్రేణులు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో గురువారం నల్లబ్యాడ్జీలు ధరించిన నిరసన తెలిపారు. ఈ మేరకు పట్టణా ధ్యక్షుడు మాట్లాడుతూ విపక్ష సభల తీరు అత్యంత దారుణంగా ఉండడం సిగ్గు చేటన్నారు. స్పీకర్‌ని వ్యంగ్యంగా అనుమానించడానికి ఒక ఎంపి అత్యంత దారుణంగా ప్రవర్తిస్తూ కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ ఇట్టి విషయాన్ని వీడియో తీస్తూ... ఇలా వ్యవహరించడం తప్పు అని చెప్పాల్సిన అధినేత రాహుల్‌గాంధీయే వీడియో తీయడం సిగ్గుచేటన్నారు. రాహుల్ గాంధీ, ఎంపి సభ్యులు వెంటనే రాజ్యసభ చైర్మెన్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, నాయకులు యాదగిరి బాబు, ఇల్లెందుల శ్రీనివాస్, కొల్లెపు శ్రీనివాస్, బండారి రమేష్, గండగాధర్, పిన్నంశెట్టి, బొడ్ల నాగేష్, సుంకెటి విజయ్, కొయ్య లక్ష్మణ్, జుంగుల అనిల్, సుంకె ఆశోక్, కలికోట శ్రీకాంత్, జెట్టి రూపేష్, బొడ్ల ఆనంద్, భీమనాతి విజయ్, శేఖర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల రాములుకు సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ఇటీవల జరిగిన పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారికి ప్రతీ రోజూ అన్నదానం నిర్వహించిన ప్రముఖ వ్యాపార వేత్త ఆకుల రాములును జడ్పీటిసి మినుపాల స్వరూపరాణి ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజయ్య, రఫీక్, రాజు తదితరులున్నారు.

## ఆవునూర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



శ్రీనివాస రామానుజన్ 136వ జయంతి సందర్భంగా ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్‌ఛార్జి శారద పర్యవేక్షణలో గురువారం ముందస్తుగా గణిత దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఆకృతిలో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. గత వారం రోజుల నుంచి మ్యాథమెటిక్స్ సంబురాలు నిర్వహిస్తుండగా, మండల స్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులు సాత్విక, తులసి, ప్రసన్న, చైతలికు పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి శారద గణిత సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు నల్ల పరుశ రాం, ఉపాధ్యాయినీ కవిత, ఉపాధ్యాయులు విశ్వనాథ్, మనోహర్, ప్రభాకర్, పిఈటి సురేష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 36వ మహా అన్నదానకార్యక్రమం

నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం యందు గురువారం శ్రీశ్రీ అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో 36వ మహా అన్నదాన దాతలుగా శీలం నాగలక్ష్మి రామ కిషోర్ రెడ్డి దంపతుల శ్రేష్ట జన్మదిన సందర్భంగా సబ్ రిజిస్టర్ నర్సంపేట డాక్టర్ హిమబిందు డాక్టర్ శివానంద్ నాయక్ అమ్మ హాస్పిటల్ నర్సంపేట,లక్కా నరేందర్, జాటోతు మంజిలాల్ చెన్నారావుపేట వాస్తవ్యులు ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి స్వామివారికి నైవేద్యం సమర్పించగా మాలాదార స్వాములకి భక్తులకి అన్నదానం నిర్వహించారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలు శోచనీయం

**- బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సత్తయ్య**

చందుర్తి, ప్రభాతవార్త.



ఉప రాష్ట్రపతి హోదాను విస్మరిస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడం శోచనీయమని బిజెపి నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య అన్నారు. ఉప రాష్ట్రపతికి, దేశ ప్రజలకు రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి మంచి బుద్ధిని ప్రసాదించలని చందుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. పార్లమెంట్ కాంప్లెక్స్ వద్ద తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ, ఉప రాష్ట్రపతిని ఉద్దేశించి మిమిక్రీ చేసిన ఘటనను సమర్థిస్తూ రాహుల్ గాంధీ వీడియో తీయడమే కాకుండా భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడిన రాహుల్ గాంధీ దేశ గౌరవాన్ని మన రాజ్యాంగాన్ని అవమానించారని అన్నారు. దేశ ప్రజలకు, ఉప రాష్ట్రపతికి రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి చిర్రం తిరుపతి, నాయకులు లోకోజి సతీష్, బోర్గాయ తిరుపతి, చింతకుంట సాగర్, గడికొప్పుల జీవన్, తిరుమల్ రెడ్డి, లొలపు శేఖర్, మేడిశెట్టి శ్రీహరి, భూక్య తిరుపతి తదితరులున్నారు.

## పాత బ్రిడ్జీ స్టీల్ అక్రమ తరలింపు

**జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోసల చంద్రం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

నిబంధనలకు విరుద్ధంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట రహదారిలో కూల్చివేస్తున్న పాత బ్రిడ్జీ స్టీల్‌ను అక్రమంగా తరలిస్తున్నారని జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోసల చంద్రం గురువారం ఆరోపించారు. హైలెవల్ బ్రిడ్జీ నిర్మాణక్రమంలో భాగంగా పాత బ్రిడ్జీని కూల్చి దానికి సంబంధించిన స్టీల్‌ను వ్యాన్లలో నింపి తరలిస్తున్నారని మండిపడ్డారు. ప్రాత బ్రిడ్జీ నేలమట్టం చేయడంతో వచ్చే టన్నుల కొద్ది స్టీల్‌ను లెక్కలేకుండా ఏలా తరలిస్తారని సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాత ఇనుప సామానుకు చెందిన వారు ఇట్టి స్టీల్‌ను వ్యాన్ల ద్వారా తరలించుకు వెళ్తున్నారని తెలిపారు. పాత స్టీల్ క్వింటాల్‌కు 4వేల చొప్పున విక్రయించిన లక్షల రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం జరిగే అవకాశాలున్నాయని వాపోయారు. అధికారులకు తెలిసే జరుగుతుందన్న అనుమానాలు వ్యక్తంచేశారు. తరలింపుపై అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజావాణి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.






## డివైడర్‌ను ఢీకొని లారీ బోల్తా


మెట్‌పల్లి - ప్రభాతవార్త :



జగిత్యాల నుండి నిజామాబాద్ వైపు కర్రల లోడుతో వెళ్తున్న లారీ మెట్‌పల్లి పట్టణ శివారులోని వట్టి వాగు సమీపంలో నూతనంగా నిర్మించిన డివైడర్‌ను ఢీకొని బోల్తా పడిన సంఘటన గురువారం తెల్లవారుజామున జరిగింది. వివరాళ్లోకి వెళితే...గత కొన్ని నెలల క్రితమే జాతీయ రహదారి మధ్య డివైడర్ నిర్మాణం జరిగి నెలలు గడుస్తున్న ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో వాహన చోదకులు ప్రమాదానికి గురవుతున్నారు.

## చందుర్తి సింగల్ విండో చైర్మన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి సింగల్ విండో చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశ పెట్టేందుకు పాలక వర్గ సభ్యులు సిద్ధమయ్యారు. చందుర్తి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో 13 మంది డైరెక్టర్లు ఉండగా, ఇందులో ఎన్గల్ డైరెక్టర్ అంజయ్య రోడ్డు ప్రమాదంలోమృతి చెందారు. ప్రస్తుతం చందుర్తి సింగల్ విండో చైర్మన్‌గా తిప్పని శ్రీనివాస్ కొనసాగుతున్నారు. ప్రస్తుత చైర్మన్‌కు ఐదుగురు డైరెక్టర్ల మద్ధతు మాత్రమే ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీకి ఏడుగురు సభ్యుల మద్ధతు ఉంది. సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఏడుగురు సభ్యుల మద్ధతుతో చైర్మన్ పగ్గాలు చేపట్టారు. ఇందులో నుంచి సింగల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ టిఆర్ఎస్ పార్టని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరో డైరెక్టర్ అంజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ప్రస్తుత చైర్మన్‌కు డైరెక్టర్ల మద్ధతు తగ్గింది. అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం ఏడుగురు సభ్యుల మద్ధతు ఉంది. దీంతో చైర్మన్ శ్రీనివాస్‌పై అవిశ్వాసాన్ని ప్రవేశ పెట్టి చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంది. కాంగ్రెస్ పార్టీప్రస్తుతం అధికారంలోకి రావడంతో ఎలాగైనా చైర్మన్ పదవీని చేజిక్కించుకోవాలని ముందుకు సాగుతుంది. 12 మంది డైరెక్టర్లకు గాను ఏడుగురు మద్ధతు కాంగ్రెస్‌కు, ఐదుగురు డైరెక్టర్ల మద్ధతు టిఆర్ఎస్ పార్టీకి ఉంది.

## ఉప రాష్ట్రపతిని కించపరిచేలా వ్యవహరించడం సరికాదు

చెన్నారావుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

దేశ రెండో అత్యున్నతమైన వ్యక్తి అయిన ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీష్‌గన్‌కడ్‌ను కాంగ్రెస్ నాయకులు కించపరిచేలా వ్యవహరిం చడం తగదని బిజెపి మండల పార్టీ కన్వీనర్ దామెరుప్పుల శేఖర్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎదుట ప్రతిపక్షాల ఎంపిలు కనీస విలువలు పాటించడం లేదన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**పండ్లు, పాలు, అన్నదాన కార్యక్రమాలు..**

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:






కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం హైద్రాబాద్ అసెంబ్లీ ప్రాంగణంతో పాటు జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. శాసనసభ ప్రాంగణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రులు, కె తారకరామారావు, తన్నీరు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో కౌశిక్‌రెడ్డితో కేక్ కట్ చేయించి, కేటిఆర్, హరీష్‌రావులు కౌశిక్‌రెడ్డికి కేకు కట్ చేసి ఆశీర్వదించారు. నియోజకవర్గంలోని జమ్మికుంట గాంధీచౌక్‌లో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటిల ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేకు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసారు. హుజురాబాద్‌లో మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసారు. వీణవంక మండల కేంద్రంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి పంపిణీ చేసారు. కమలాపూర్ మండ లంలో ఎంపిపి తడక రాణి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇల్లంద కుంట మండలంలో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్‌ల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. బిఆర్ఎస్‌వి విద్యార్థి సంఘ నాయకులు కొమ్మునరేష్ ఆధ్వర్యంలో కొత్తపల్లి ఆంజనేయ స్వామి ఆలయం ముందు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం పలు మండలాలలో పండ్లు, పాలు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, మాడ సాహదేవరెడ్డి, తక్కల్లపల్లి సత్యనారాయణరావు, తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, పాతకాల రమేష్, గాజుల భాస్కర్, దిడ్డి రాము, మారెపల్లి భిక్షపతి, రావికంటి రాజులతో పాటు పలువురు వార్డు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊర చెరువుకు 'లీకేజీ' గండం


**-ధర్మారం చెరువు నుంచి వృధాగా పోతున్న నీరు**
**-ఆయకట్టు సాగుకు అంతరాయం**
**-ఆందోళనలో ఆయకట్టు రైతులు**
**-మరమ్మతులు చేపట్టని అధికారులు**

కోనరావుపేట, ప్రభాతవార్త:





ఊర చెరువు పై ఆధారపడి ఆయకట్టు రైతులు పంటలు సాగు చేసుకుంటే, ఆ చెరువుకు లీకేజీ



పడి తూం నుంచి నీరంతా వృధాగా పోతోంది. పంటల సాగు కోసం చెరువులో నిల్వ ఉన్న నీరంతా వృధాగా పోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు. కొద్ది రోజులుగా ఈ నీరంతా తూం నుంచి లీక్ అవుతుండడంతో రైతులు అధికారులు దృష్టికి తీసుకవెళ్లిన వట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కోనరావుపేట మండలం ధర్మారం ఊర చెరువు నుంచి లీకేజీ ద్వారా నీరంతా బయటకు వెళ్లిపోతుంది. గ్రామానికి ప్రధాన జలవనరైనా ఊర చెరువు కింద రెండు వందల వరకు ఆయకట్టు ఉంది. ప్రతి సారి చెరువు పై ఆధారపడి రైతులు పంటల సాగు చేసుకుంటున్నారు. వర్షా లు సంవృద్ధిగా కురియడంతో చెరువులోకి ఆశించినంతగా వర్షం నీరు వచ్చి చేరింది. దీంతో చెరువు నిండు కుండలా తలపించింది. కానీ అంత లోనే ఊర చెరువుకు రెండో తూం దగ్గర నుంచి నీరంతా వృధాగా పోవడంతో, చెరువులోని నీటి మట్టం తగ్గుతూ వస్తుంది. మరి కొద్ది రోజులు ఇలానే నీరంతా వృధగా పోతే , చెరువు ఏడారిని తలిపిస్తుందనీ రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఊర చెరువుకు మిసన్ కాకతీయ పథకం ద్వారా మరమ్మతులు చేపట్టినప్పటికి, అధికారుల పర్యవేక్షణ లోపంతో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఇలాంటి లీకేజీలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా గ్రామంలోని మత్స్యకారులు ఈ చెరువ పై ఆధారపడి చేపల వేట సాగిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన సబ్సీడి చేపలను ఇందులోనే పంపెకం చేపడుతున్నారు. కాగా చెరువులోని నీరంతా పోయి, ఎండిపోతే చేపలు మృత్యువాత పడి, తమకు ఉపాధి దూరమవుతుందని మత్స్యకారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇంజనీరింగ్ అధికారులు స్పందించి, నీరంతా వృధగా పోకుండా వెంటనే మరమ్మతులు చేపట్టి,తమను ఆదుకోవాలని ఆయకట్టు రైతులు, మత్స్యకారులు కోరుతున్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## అథ్లెటిక్స్ లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించిన వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థి

సిరిసిల్ల టౌన్ 21, ప్రభాతవార్త :




అథ్లెటిక్స్ లాంగ్ జంప్‌లో వికాస్ డిగ్రీ అండ్ పిజీ కళాశాల విద్యార్థి సిల్వర్ మెడల్ సాదించాడు. శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనివర్సిటీ లెవల్ స్పోర్ట్స్‌లో వికాస్ డిగ్రీ అండ్ పిజీ కళాశాలకు చెందిన విద్యార్థి అనవేని వేణు సిల్వర్ మెడల్ సాదించాడు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని కళాశాలలో వేణును కళాశాల ప్రిన్సిపాల్ దిడ్డి శ్రీనివాస్ ఘనంగా సన్మానించి అభినందించారు. అథ్లెటిక్స్‌లో సౌత్ జోన్ తమిళనాడుకు కూడ వేణు సెలెక్ట్ అయ్యాడు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ నామపురం దేవరాజు, అద్యాపకులు విద్యార్థినీ, విద్యారులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

రుద్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి పడిపూజ గురువారం ఘనంగా జరిగింది. అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజను గురుస్వామి శ్రీ చక్రవర్తుల పురుశోత్తమ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలు, పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి ఆది వనజ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ, ఎంపీపీ గంగం స్వరూపామహేష్, సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, ఎంపీటీసీ మంచె లావణ్యరాజేశంలు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు 100 మంది అయ్యప్ప మాలాధారణ భక్తుల స్వామియే శరణ ఘోషణతో ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో అల్లాడి రమేష్, దయ్యాల కమలాకర్, బండారి నర్సయ్య, బాబా, మాడిశెట్టి ఆనందం, మేకల రాజేందర్, మాడిశెట్టి అభిలాష్, గడ్డం శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 28న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 28న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జడ్పి సిఇఓ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 1, 2, 4, 7వ స్థాయి కమిటీ సమావేశం జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అధ్యక్షతన, అలాగే మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు 3, 5, 6వ స్థాయి కమిటీ సమావేశం సంబంధిత స్థాయి సంఘం అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించనున్నట్లు, ఈ సమావేశాలకు గౌరవ సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాలని కోరారు. సమావేశానికి సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆ ప్రకటనలో కోరారు.

# ధర్మపురి క్షేత్రంలో 23న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

- దేవాలయంలో పూర్తైన ఏర్పాట్లు







**ధర్మపురి,ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురిలోని శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఈనెల 23న వైభవంగా నిర్వహించనున్నారు.ముక్కోటి ఏకాదశి ఉత్సవాల కోసం దేవాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం నిర్వహించే ఉత్సవాలకు భక్తులు మరింత మంది ఎక్కువగా హాజరవుతారని ఆలయ అధికారులు భావించి అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేపట్టారు.ముక్కోటి ఏకాదశి రోజు ఉత్తర ద్వారం నుండి ఒక్క క్షణం పాటు స్వామివారిని చూసినట్లయితే కోటి యజ్ఞాలు చేసిన ఫలితం లభిస్తుందని బ్రహ్మాండ పురాణంలో వివరించబడింది.దాంతో ముక్కోటి ఏకాదశి రోజు భక్తులు వేలాదిమంది క్షేత్రానికి చేరుకొని స్థానిక దేవాలయంలో ఉత్తర ద్వారం నుండి స్వామివారిని దర్శించుకుంటారు.

**కార్యక్రమాల వివరాలు :** ఈనెల 23 శనివారం రోజున ప్రాత:కాలం 2 :30 గంటలకు లక్ష్మి సమేత శ్యోగా,ఉగ్ర నరసింహ,శ్రీవెంకటేశ్వర స్వాముల మూల విరాట్‌లకు మహా క్షీరాభిషేకం నిర్వహిస్తారు.ప్రాత:కాలం 4 గంటలకు వైకుంఠ ద్వారం వద్ద పుష్పవేదికపై ఆసీనులై ఉన్న ముువ్వురు స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.ప్రాత:కాలం 5 గంటలకు ధర్మపురి పీఠాధిపతి శ్రీసచ్చిదానంద సరస్వతి మహాస్వాములచే వైకుంఠద్వార దర్శన పూజ నిర్వహించిన అనంతరం వైకుంఠ ధ్వారాన్ని తెరుస్తారు.ఉదయం 8 గంటలకు స్వామివారి ఉత్సవమూర్తుల ఊరేగింపు సేవ నిర్వహిస్తారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ముఖ్య అతిథిలుగా రాష్ట్ర దేవాలయ శాఖమంత్రి కొండ సురేఖ,పెద్దపల్లి ఎంపి వెంకటేష్‌నేత,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరవుతారని దేవస్థానం ఈవో శ్రీనివాస్ తెలిపారు. దేవాలయంలో నిర్వహించే ఇట్టి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ఈవో శ్రీనివాస్,దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్నలు కోరారు.

## జాతీయ పురస్కారాలకు ఆహ్వానం

**ఓదెల, ప్రభాత వార్త:** యువ చైతన్య వెల్ఫేర్ సొసైటి విశ్వకర్మ సేవా ఫౌండేషన్ స్వచ్ఛంధ సేవా సంస్థల ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాలకు ఆహ్వానిస్తున్నట్లు నిర్వహణ కమిటి గౌరవ అధ్యక్షులు డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య, చైర్మన్ డాక్టర్ వల్లబోజు మోహన రావు, కో చైర్మన్ డాక్టర్ పోడిచెట్టి విష్ణువర్ధన్, ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ కో ఆర్డినేటర్ రాజ్ ఆచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి జాతీయ పురస్కారాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, తదితర రంగాల్లో ఉద్యోగ ఉపాధ్యాయ, ప్రజా ప్రతినిధులు, తదితర రంగాల్లో పనిచేస్తున్న వారు పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జనవరి 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని, గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించబడునని, జాతీయ పురస్కారాల ప్రధాన ఉత్సవ కార్యక్రమం జనవరి 28న వరంగల్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ పురస్కారాలు ప్రధానం చేసే వేదికను త్వరలో ప్రకటిస్తామని, దరఖాస్తులను వివరాలకు ప్రోగ్రాం కమిటి మెంబర్ బి. రవీంద్రాచారి చారి (9989464261) ని సంప్రదించగలరని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9441261585, 9347092048 సంప్రదించాలని పేర్కొన్నారు.

# లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయాలి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గ్రామీణ పేదరిక నిర్మూలన ద్వారా అమలు చేస్తున్న సెర్ప్ కార్యక్రమాలకు సంబంధించి లక్ష్యాలను చేరుకోవడానికి గ్రామ సమాఖ్య ప్రతినిధులు పూర్తి స్థాయిలో కృషి చేయాలని జిల్లా అదనపు ప్రాజెక్టు అధికారి శ్రీకర్ సుదీర్ అన్నారు.జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో అన్నపూర్ణ,అక్షర మండల సమాఖ్యల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ ఆర్థిక సంవత్సరం మార్చిలోపు నిర్దేశించిన అన్ని లక్ష్యాలను చేరుకునే విధంగా ఆయా గ్రామాల్లోని గ్రామ సమాఖ్యలు కృషి చేయాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన సందర్భంగా కోవిడ్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి.పురుగు మందులు లేని వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించాలని,నిర్మల్ జిల్లాలో అక్కడి మండల సమాఖ్య ఆధ్వర్యంలో చక్కటి ఆర్గానిక్ వ్యవసాయం చేస్తూ మంచి లాభాలను గడుస్తున్నారని అలా జగిత్యాల మండల సమాఖ్య కూడా ఆలోచన చేయాలని అన్నారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎపిడి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి వేడుకలు నిర్వహించి,శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.సెర్ప్ జిల్లా సూపరిండెంట్‌లు మాణిక్‌రెడ్డి, వెంకటేష్, విజయభారతి, మండల




సీనియర్ అసిస్టెంట్ వి.గంగాధర్, జూనియర్ అసిస్టెంట్లు విద్యాసాగర్, గంగారాం, రవీందర్, మరియు, మంగ, రూరల్ అధ్యక్షురాలు యం.సత్తవ్వ,అర్బన్ అధ్యక్షురాలు డి.గంగాభవానిలతో పాటు అన్ని గ్రామాల అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ నియంత్రికులపై నిన్న కోతులు.. నేడు పాము

- 5 గంటలు నిలిచిన విద్యుత్ సరఫరా

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల విద్యుత్ ఉప కేంద్రం పరిధీలో విద్యుత్ సరఫరాకు కోతులు ఆటంకం కల్పించడమే కాకుండా ఏకంగా ఓ పాము విద్యుత్ బ్రేకర్లలో చొరబడి విద్యుత్ సిబ్బందికి టెక్నికల్ అధికారులకు ముచ్చెమటలు తెప్పించింది. మల్యాల మండలంలో ఇప్పటికే కోతుల బెడద వల్ల తరుచూ విద్యుత్ తీగలపై నియంత్రికలపై పడి సరఫరాలో ఆటంకాలు కల్పించడంతో ప్రజలు అవస్థలు పడుతుండగా, ఎప్పుడు ఎక్కడ కోతులు తీగలపై పడి ప్రమాదం వల్ల సరఫరా నిలిచిపోతుందో తెలియక విద్యుత్ సిబ్బంది కూడా ఆందోళనకు గురవుతున్నారు. బుధవారం కోతులు కోట్లాడుకుని విద్యుత్ నియంత్రికాలపై మృతి చెందగా గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. గురువారం కూడా పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజులు కాలిపోవడంతో సమస్య తలెత్తగా టెక్నికల్ సిబ్బంది వచ్చి యార్డ్‌లో పిటి ఫ్యూజులు సరిచేసిన కూడా సరఫరా బ్రేక్ కావడం తిరిగి చుట్టూ లైన్లను కూడా సిబ్బంది గాలించారు. అయితే ఇక్కడ లోపం లేకపోవడంతో యార్డులోనే బ్రేకర్ వద్ద పరిశీలించగా అందులో ఓ పాము ప్రత్యక్షమైంది. దాన్ని తొలగించి





సుమారు 5 గంటల అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఇదిలా ఉండగా కోతుల బెడద వల్ల గృహ వినియోగదారులతో పాటు ప్రధాన తీగలపై కూడా కోతులు నష్టాన్ని కల్పించడం విద్యుత్ సంస్థకు నష్టంతో పాటు వినియోగదారులకు కష్టాలు తెప్పిస్తున్నాయి. కోతుల బెడదను నివారించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పాలిటెక్నిక్ సృజన టెక్ ఫెస్ట్



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ఎలక్ట్రికల్, టెక్స్‌టైల్, సిసిపి విభాగాలకు సంబంధించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పాలిటెక్నిక్ సృజన టెక్ ఫెస్ట్ 2023 నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళ్ళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టలను ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా సిరిసిల్ల జెఎన్‌టియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టట్ జిఎన్.శ్రీనివాస్, పాలిటెక్నిక్ కళావాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజగోపాల్ ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టలను జనవరిలో హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి సృజన టెక్ ఫెస్ట్‌కు ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎలక్ట్రికల్ విభాగంలో హుస్నాబాద్ విద్యార్థుల ప్రాజెక్ట్, టెక్స్‌టైల్ విభాగంలో అగ్రహారం పాలిటెక్నిక్ ప్రాజెక్టలు ఎంపికయ్యారు. న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ జిఎన్.శ్రీనివాస్, డాక్టర్ ఎం.మల్లారెడ్డి, కణ్ణన్, రమేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి కో ఆర్డినేటర్లు పి.శ్రీదేవి, పి.ప్రభాకర చారి, ఉపన్యాసకులు డాక్టర్ ఆర్.దశరథం, శ్రీను, కిరణ్‌కుమార్, నర్మద, హసీనా బేగం పాల్గొన్నారు. కళాశాల సృజన కో ఆర్డినేటర్ డాక్టర్ కె.హిమజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మార్చిలోపు ఎల్లంపల్లి ప్యాకేజీ అమలుకు నోచుకునేనా ?

- మక్కాన్‌సింగ్‌పై ముంపు గ్రామాల లబ్ధిదారుల ఆశలు

**పాలకుర్తి, ప్రభాతవార్త:** ఎల్లంపల్లి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ మార్చిలోపు అమలుకు నోచుకునేనా అనే వాధనలు ప్రాజెక్ట్ ముంపు గ్రామాల్లో వ్యక్తమవుతుంది. ఈ విషయంలో కొత్తగా గెలిచిన రామగుండం శాసన సభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌పైన ముంపు గ్రామాల లబ్ధిదారులు కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్యాకేజీ అమలుకు నోచుకుంది. ఇప్పటి వరకు తొమ్మిది సంవత్సరాలు గడిచిన ఇంత వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు చెల్లించాల్సిన ప్యాకేజీ అమలుకు నోచుకోలేకపోయింది. ఇటీవలి సాధారణ ఎన్నికలకు ముందు చేతికి వచ్చినట్టే వచ్చి ఎన్నికల కోడ్ అడ్డం రావడంతో ఆగిపోయింది. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలున్నప్పటికీ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు చెల్లించాల్సిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి ఎలాంటి చొరవ కనబరచలేదు. కానీ చివరి నిమిషంలో ఎన్నికలకు ముందు 22 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఎన్నికల కోడ్ అడ్డం రావడంతో ఈ చెల్లింపు ప్రక్రియ నిలిచిపోయింది. 22 కోట్ల రూపాయలు జిల్లా కలెక్టర్ అకౌంట్‌కు వచ్చి తిరిగి పిడి అకౌంట్‌కు మళ్లిపోయాయి. ఆర్డీఓ అకౌంట్‌లో ఇట్టి డబ్బులు జమా అయ్యి ఉండేది ఉంటే... ప్యాకేజీ చెల్లింపు అమలుకు నోచుకునేది. 2015 వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు 2లక్షల రూపాయలు చెల్లించాలంటూ 22 కోట్ల రూపాయల నగదు ప్రభుత్వం విడుదల చేసింది. ప్రాజెక్ట్ పరిధిలో వేంనూర్, కుక్కలగుడూర్, మద్దిర్యాల, పొట్యాల, ఎల్లంపల్లి, ముర్మూర్, వెల్గటూర్ మండలంలోని ఉండేడ గ్రామాలు ఉన్నాయి. 2012లో గతంలో పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్న శ్రీధర్‌బాబు చొరవతో ఈ గ్రామాల వారికి పాత ప్యాకేజీ చెల్లించడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు తొమ్మిది సంవత్సరాలుగా తిరిగి చెల్లింపునకు నోచుకోలేదు. ఇటీవల ఎన్నికల సందర్భంగా తన ప్రచార పర్వంలో రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ముంపు గ్రామాల్లో మాట్లాడుతూ ఆర్అండ్ఆర్ ప్యాకేజీపై తన తొలి సంతకం ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఆయన ఇచ్చిన హామీ ముంపు గ్రామాల ప్రజల్లో కొత్త ఆశలను చిగురింపజేశాయి. భారీ మెజారిటీతో గెలిచిన మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌పై ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లింపు బాధ్యతలు ఉన్నాయంటూ ముంపు గ్రామాల ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు. మార్చి లోపు ఈ చెల్లింపు పూర్తి కాకపోతే మళ్లీ కొత్తగా బిల్లులు చేయడం, నిధులు ఫ్రీజ్ అయ్యే అవకాశాలుంటాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాబట్టి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఈ ప్యాకేజీ చెల్లింపు విషయంలో చొరవ తీసుకోవాలని వేంనూర్ సర్పంచ్ కోల లత, మద్దిర్యాల సర్పంచ్ సందల సంధ్య, పొట్యాల సర్పంచ్ నీరజ, ఎల్లంపల్లి సర్పంచ్ గుమ్ముల రవీందర్, ముర్మూర్ సర్పంచ్ బాదరవేని స్వామి, ఉండేడ సర్పంచ్ సుదగోని లావణ్య కోరుతున్నారు.

# ప్రతిభకు పట్టం కట్టిన అల్ఫోర్స్ మాథ్స్ మెజెస్టి





**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** శ్రీనివాస రామానుజన్ నేటి తరానికి గొప్ప మార్గదర్శకులని, నూతన అధ్యాయానికి నాంది పలికిన మహనీయుడని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో అల్ఫోర్స్ మ్యాథ్స్ మెజెస్టి వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, మాట్లాడుతూ.. విద్యార్థులకు గణిత శాస్త్రంలోని విషయాలతో పాటు వివిధ నమూనాల పట్ల సమగ్రమైన అవగాహన కల్పించి వాటిలో కొత్త విషయాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలుపుతూ ప్రతి విద్యార్థి ఈ విధంగా చేయడం వలన ఇతరులపై పైచేయి సాధిస్తారని, ఉత్తమంగా ఖ్యాతి ఘడిస్తారని చెప్పారు. ప్రత్యేకంగా విషయాలలో పట్టు పొందడానికై, సృజనాత్మకతను పెంపొందించుకోవడానికై వివిధ అంశాలలో పట్టు సాధించడం అనివార్యం అని చెప్పారు. అదే విధంగా భారతదేశ గణిత శాస్త్రంలో చిన్నతనం నుండే నూతన ఆవిష్కరణలకు నాంది పలికినటువంటి మహనీయుడు శ్రీనివాస రామానుజన్‌ని గుర్తుచేస్తూ నేటికి వారు ప్రవేశపెట్టినటువంటి సూత్రాలు, పలు అంశాలు పలు దేశాలలో నేటికి అమలులో ఉండడం వారి కృషికి నిదర్శనం అని చెప్పారు. విద్యార్థులు తల్లిదండ్రులు నిర్దేశించిన విషయాలను క్రమం తప్పకుండా పాటించి ఘన విజయాల వైపు పయనించిన కోరారు. గణిత శాస్త్రంలోని విషయాలు తూచా తప్పకుండా తెలుసుకొని కొత్త విషయాలను కనుగొని ఉత్తమంగా ముందుకు పయనించి విజయవంతం కావాలని చెప్పారు. ఉత్సవాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి మ్యాజిక్ మ్యాట్రిక్స్, రోబో సర్కిల్, క్యూబ్ బిల్డింగ్, పలు నమూనాలు చాలా ఆలోచింపజేశాయి. రామానుజన్ దేశానికే ఆదర్శప్రాయుడు, నాటికలు అబ్బురపరచాయి, విద్యార్థులు ఆలపించినటువంటి గేయాలు ఉత్సాహాన్ని నింపాయి. సుమారు 200 మంది విద్యార్థులు వివిధ ఆకర్షనీయ నమూనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి ఎంపీల తీరుపై జిల్లావ్యాప్తంగా బీజేపీ శ్రేణుల నిరసన

- ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీష్ ధనఖడ్‌ను వెక్కిరించడాన్ని ఖండిస్తున్నాం
- విపక్ష కాంగ్రెస్ హద్దులు మీరి ప్రవర్తిస్తుంది - బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఇండియా కూటమి ఎంపీల తీరును నిరసిస్తూ, ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ దన్ ఖడ్ వెక్కిరిస్తూ తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ వ్యవహరించిన తీరును ఖండిస్తూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో బీజేపీ శ్రేణులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు. విపక్ష కూటమికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి పట్ల కాంగ్రెస్ మిత్ర కూటమి, రాహుల్ గాంధీ వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ దాని మిత్ర పార్టీలు, ఇండియా కూటమి నేతలు హద్దులు మీరుతున్నారని, రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులను పదేపదే అవమానిస్తున్నాయన్నారు. భారత రాజ్యాంగాన్ని, ఉపరాష్ట్రపతిని అవమానిస్తే సహించేది లేదన్నారు. రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్‌ని కాంగ్రెస్ మిత్ర కూటమి హేళన చేసి సభ మర్యాదలను ఉల్లంఘించిందని మండిపడ్డారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ నాలుగు రాష్ట్రాల్లో ఘోరంగా ఓటమిపాలైందని, ఓటమిని జీర్ణించుకోలేకనే పనికిమాలిన చిల్లర రాజకీయాలు, పార్లమెంట్ వేదికగా కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. సుదీర్ఘకాలం దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ వ్యవస్థను అవమానించడం సిగ్గుచేటన్నారు. విపక్ష సభ్యులు, రాహుల్ గాంధీ తమ ప్రవర్తనతో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను దారుణంగా హేళన చేశారని ఆయన ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకసభ లోప భారత ఔన్నత్యం చాటే బిల్లుల ఆమోదం జరుగుతుంటే బయట ప్రతిపక్ష సభ్యులు వారి విలువలు దిగజార్చుకుంటున్నారని, దీంతో ప్రజారక్షకులు బక్షకులకు తేడా ఏంటో సుస్పష్టంగా అర్థమైందన్నారు. లోగడ పార్లమెంట్ భవన్‌లోకి చుచ్చుకు వచ్చి స్మోక్ వదిలిన ఘటన మరవక ముందే, రాజ్యసభ చైర్మన్‌ను కాంగ్రెస్ మిత్ర కూటమి హేళన చేసిందని, ఇవ్వన్ని పథకం ప్రకారమే జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా సభ మర్యాదలను ఉల్లంఘించిన ఇండియా కూటమి సభ్యులపై చర్యలు తీసుకుంటే బీజేపిని బద్నాం చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తుందన్నారు. రాజ్యసభ చైర్మన్ ఉపరాష్ట్రపతిని హేళన చేసిన తృణమూల్ కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడుపై చర్య తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాజ్యసభలో ఎంపీలు అనుచితంగా ప్రవర్తించడం వల్లే సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌పై ప్రజాస్వామ్యంపై గౌరవం లేని ఎంపీలను శాశ్వతంగా అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్‌రావు, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, జాన పట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ, సుధాకర్ పటేల్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో
# టాలెంట్ రివార్డు టెస్ట్స్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ప్రస్తుతం తెలంగాణలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈనెల 24 ఆదివారం రోజున ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు పారమిత టాలెంట్ రివార్డు టెస్ట్స్ నిర్వహిస్తున్నట్లు పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే సదుద్దేశంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని, ఈ టాలెంట్ రివార్డ్ బహుళైచ్చిక పద్ధతిలో ఉంటుందని జేఈఈ విద్యార్థులకు మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ 200 మార్పులు చొప్పున, నీట్ విద్యార్థులకు బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ 200 మార్కులు చొప్పున ఉంటాయని తెలిపారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన దాదాపు 20 శాతం విద్యార్థులకు 100 శాతం ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఆసక్తి గల విద్యార్థులు ˇ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని కోరారు.

# శ్రీరామ భక్తుల చెంతకు శ్రీరామచంద్రుని అక్షింతలు

- అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు ప్రతి ఇంటికి చేరాలి

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** అయోధ్య రామ మందిరం నిర్మాణం పూర్తి అయిన నేపథ్యంలో జనవరి 22వ తేదీన ప్రతిష్ట మహోత్సవం కానున్న శుభసందర్భంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య రామచంద్రుని పాదాల చెంత పూజలు అందుకొని దేశంలోని వివిధ గ్రామాలలోని అనంతకోటి రామభక్తుల చెంతకు శ్రీరామచంద్రుని అక్షింతలు చేరుతున్న క్రమంలో భాగంగా నుస్తులాపూర్ నుండి స్వామి వారి కలశం, అక్షింతలు, కరపత్రాలు తదితరములు మంగళహారతులతో భక్తి పరవశ్యంతో భజనలు చేస్తూ చిగురుమామిడి మండలంనకు చేరుకోగా పాంబండ ఆంజేనేయస్వామి ఆలయంలో భద్రపరిచారు. అయ్యోధ రామమందిరం నిర్మాణం కోసం ఇంటింటికి తిరిగి నిధిని సేకరించిన తరహాలోనే అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను ప్రతి ఇంటికి చేరేలా ప్రతి గ్రామంలోని భక్తులు, వివిధ క్షేత్రాలకు సంబంధంచిన ప్రతినిధులు యోజన చేసుకొని అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తీర్థ క్షేత్ర ట్రస్ట్ తిమ్మాపూర్ ఖండ సభ్యులు కొంటు సంపత్ కోరారు. ఈ కార్యక్రమంలో కోనేటి ఉమేష్ స్వామి, శ్రీరామోజు రాజ్‌కుమార్, పోలోజు సంతోష్, బింగి లక్ష్మినారాయణ, మాడ శ్రీనివాస్, ముంజ శ్రీకాంత్, చెందబోయిన పర్శరాములు, వడ్లూరి నరేష్, కుతాడి కొమురయ్య, లోకిని అంజి, బుద్దార్థి మహేందర్, తులాయిల వెంకటేష్, కంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## కరీంనగర్‌లో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం, కబ్జాలపై భగ్గుమన్న బీజేపీ శ్రేణులు


- కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన
- భూ బకాసురుల నుండి కరీంనగర్‌ను రక్షించాలి




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో అన్యాక్రాంతమవుతు, కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కరీంనగర్ అసెంబ్లీ బీజేపీ శ్రేణులు కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నేతలు మాట్లాడుతూ.. కరీంనగర్ అసెంబ్లీ పరిధిలోని తీగల గుట్టపల్లి, బొమ్మకల్, కొత్తపల్లి, బావుపేట, ఎలగందులతో పాటు పట్టణంలోని అనేక ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతూ కబ్జాకు గురవుతున్నాయని ఆరోపించారు. లోగడ బీఆర్ఎస్ ప్రభుత్వ అండదండలతో బీఆర్ఎస్ నేతలు కొందరు కరీంనగర్ అసెంబ్లీ పరిధిలోని అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను కబ్జా చేశారన్నారు. భూ కబ్జాలకకు పాల్పడిన బీఆర్ఎస్ నేతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మెతక వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. ప్రధానంగా సీతారాంపూర్‌లోని 71 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి అంశం వివాదాస్పదంగా మారిన నేటికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఇప్పటికైనా అలసత్వం విడాలని, అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను రక్షించడానికి, భూ బకాసరుల నుండి కరీంనగర్‌ను కాపాడడానికి తగిన చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపురమేష్, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, జానపట్ల స్వామి, సుధాకర్ పటేల్, ఎడమ సత్యనారాయణ రెడ్డి, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కార్పొరేటర్లు పెద్దపల్లి జితేందర్, కోలగాని శ్రీనివాస్, దురిశెట్టి అనుప్, చొప్పరి జయశ్రీ, నాగసముద్రం ప్రవీణ్, బండ రమణారెడ్డి, ఎన్నం ప్రకాష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పాదం శివరాజ్, పురం హరి, లడ్డు ముందడ, శ్రీనివాస్, అనిల్, బల్బీర్ సింగ్, లడ్డు ముందడ, రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడుగా
# దేవిశెట్టి నవీన్ కుమార్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడుగా దేవిశెట్టి నవీన్ కుమార్ నియామకం జరిగింది. ఈ మేరకు పట్టణ అధ్యక్షులు నగునూరి రాజేందర్ నియామక పత్రాన్ని నవీన్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్ది వేణుగోపాల్, కోశాధికారి సుద్దాల వెంకటేష్, సంఘ సభ్యులు కొల్లిపాక శ్రీనివాస్, ఎల్లంకి సంతోష్, చిట్టిమల్ల ప్రశాంత్, పైడా రవి తదితరులు పాల్గొన్నారు. సంఘ పటిష్టత కోసం, అభ్యున్నతి కోసం చేపట్టే కార్యక్రమంలో తన సంపూర్ణ సహకారం అందించి, ఆర్యవైశ్య జాతికి సామాజికకంగా, రాజకీయంగా పెంపొందించుటకు కృషి చేస్తానని ఈ సందర్భంగా నవీన్ కుమార్ తెలిపారు.



# ఘనంగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అదే విధంగా బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి హనుమాన్ దేవాలయం లో హుజు రాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పూజలు చేసి కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి, బిఆర్ఎస్వీ జమ్మికుంట టౌన్ అధ్యక్షులు కొమ్ము నరేష్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ప్రజల ఆశీర్వాదంతో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గెలుపొందడం జరిగిందని మళ్ళీ వారికి ఆశీర్వాదం ప్రజలందరూ ఇవ్వాలని కోరారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయంగా ముందంజలో ఉండాలని మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని భగవంతుని ప్రార్ధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, కౌన్సిలర్లు బిఆర్ఎస్వీ టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్, జవ్వాజీ అనిల్, బండి నాగరాజు, 18వ వార్డు అధ్యక్షులు పురపాటి సాయి కుమార్, 24 వార్డు యూత్ అధ్యక్షులు వీర్ల అఖిల్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలను బడిలో చేర్పించుట సర్వే

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నెల రోజుల బడి బయట పిల్లల గుర్తింపు కోసం సర్వే నిర్వహించడం జరుగుతున్నది. ఈ సర్వే కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండలంలోని కొన్ని గ్రామాలలో మండల సిఆర్పిలు తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇట్టి తనీఖీలను ఇటుక బట్టీల దగ్గర, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన బడి ఈడు పిల్లలను గుర్తించడం జరిగింది. వారిని బడిలో చేర్పించడం కోసం జిల్లా యంత్రాంగం నుండి ఏఎంవో శ్రీనివాస్, మండల విద్యాధికారి ఈ. రామ్ కిషన్ రాజు, కాంప్లెక్స్ హెచ్ఎంఎస్ ఈ. రాజ మల్లయ్య, ఉపాధ్యాయులు శ్రీధర్, మండలంలోని సీఆర్పీలు సుభాష్, శ్రీనివాస్ లు గుర్తించినటువంటి ప్రాంతాలను సందర్శించి వారిని పాఠశాలలో తగిన తరగతులలో చేర్పించుటకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పిడబ్ల్యాసి పవన్, సిఆర్పిలు సుభాష్, శ్రీనివాస్, కరుణ లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కమలాపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి 39వ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కౌశిక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిండూ నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో ఉండాలని, మరో 30 సంవత్సరములు హైదరాబాద్ నియోజకవర్గానికి సేవలు చేసే భాగ్యాన్ని, నియోజకవర్గానికి సేవలు చేసే భాగ్యాన్ని నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో తీసుకువెళ్ళే విధంగా చూడాలని ఆ దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు పెండ్యాల రవీందర్ రెడ్డి, సర్పంచులు విజయ తిరుపతిరెడ్డి, లడే గోపాల్, ఎంపిటిసి భాస్కర రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇంద్రసేనా రెడ్డి, తక్కలపల్లి సత్యనారాయణ రావు, తడక శ్రీకాంత్, దుర్వేశ్, వీరేశం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయానికి చేరుకున్న అయోధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి అక్షింతలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



గత 500 సంవత్సరాలుగా శిథిలావస్థలో (వివాదంలో) ఉన్న అయోధ్యలోని సీతారామచంద్రస్వామి పున: ప్రతిష్ట కార్యక్రమం జనవరి 22 న ఉన్నందున ఆ ఆలయ అక్షింతలు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవాలయానికి చేరుకున్నాయి. ఈ అక్షింతలని విశ్వహిందూ పరిషత్ నాయకులు గుండా వరప్రసాద్, ఆవాల రాజారెడ్డి, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ఆకుల రాజేందర్, మాగంటి భాస్కర్ ల ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ దేవాలయం, శివాలయం, శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయం, బద్ది పోచమ్మ ఆలయాల కమిటి సభ్యులతో ఆబాది జమ్మికుంట బస్టాండ్ నుండి శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయం వరకు కర్ణకొండ ఆంజనేయులు, కైలాస కోటి సమ్మయ్య, జక్కు రవీందర్, ఆకుల మహేందర్, పంజాల అనిల్, ముదాం తిరుపతి, ముదాం మోహన్, డిటి భీమన్న, డిటి రాజు, ఇల్లందుల సురేష్, పోలేటి అనిల్, కైలాసకోటి గణేష్, మద్దూరి హరిప్రసాద్, నేదురు కవిత అనేక మంది మహిళ భక్తులతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

## బేటి బచావో బేటి పడావోపై అవగాహన కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఐసిడిఎస్ ప్రాజెక్టు భీమదేవరపల్లి, కమలాపూర్ తహశీల్దార్ మాధవి సమక్షంలో బేటి బచావో బేటి పడావో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల తహశీల్దార్ మాధవి సమక్షంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటి సభ్యులకు, కమలాపూర్ మండల అధికారులకి బేటి బచావో బేటి పడావో పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు పిల్లలతో ఎలా వ్యవహరించాలి, పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే పిఓఎస్ఐసి ప్రవీణ్ మండల స్థాయి బాల పరిరక్షణ కమిటి యొక్క బాధ్యతలను వివరించారు. డిహెచ్ఈడబ్ల్యూ కో ఆర్డినేటర్ కళ్యాణి, బేటి బచావో బేటి పడావో కు సంబంధించినటువంటి, నిర్వహించేటువంటి వివిధ కార్యక్రమాలపై వివరణ, సూచనలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా సర్పంచుల ఫోరం అధ్యక్షులు పెండ్యాల రవీందర్ రెడ్డి, గ్రామస్థాయి కమీటిలను బలోపేతం చేసే కార్యక్రమాల గురించి వివరించారు. ఎంపివో విమల, వాచ్ఈవో ప్రభాకర్, ఏఎన్ఎం జమున, ఐకెపి ఇంచార్జీ రవీందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష, అంగన్వాడీ టీచర్స్ మాట్ల పద్మ, పద్మకుమారి, మార్గం శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహనుండాలి

నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మహిళా బాలల హక్కుల చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రోగ్రామ్ రిసోర్స్ పర్సన్ గుడివాడ అశోక్ పేర్కొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## అనాథ వృద్ధులకు ఆపన్నహస్తం

-బాలవికాస ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:






సృష్టిలో అందరికి అన్ని ఉండి, అనాథలుగా జీవించేవారు ఉంటారు ఈ సమాజంలో.. నిజంగానే ఏ దిక్కులేని వారు.. మన మధ్యనే ఉంటారు.. అలాంటి వారికోసం ఆపన్న హస్తం అందించేందుకు అంతర్జాతీయ అనాథల ఆధారణ దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం హుజురాబాద్, జమ్మికుంట మండల కేంద్రాలలో బాలవికాస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని 10 గ్రామాల నుండి నా అనే ఏ దిక్కులేని 30మందికి పైగా అనాథ వృద్ధులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి బాలవికాస కో ఆర్డినేటర్ రాణి, అమూల్యలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాణి, అమూల్యలు మాట్లాడుతూ బాలవికాస మహిళ కార్యక్రమాలలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో ఎవరు లేని అనాథ వృద్ధులను తీసుకుని, ఇలాంటి కార్యక్రమం బాలవికాస ఫౌండర్ బాల థెరిస్సా జింగ్రాస్ నిర్వహించడం, గ్రామాల దాతలు సహాయం చేసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మానవ సేవే.. మాధవ సేవగా భావించి, పండుటాకులుగా మిగిలిపోయిన అనాథ వృద్ధులకు ఈ సమాజంలో ప్రతి ఒక్కరు స్పందించి, వారికి చైతనైన విధంగా చేయుతనివ్వాలని రాణి, అమూల్యలు విజ్ఞప్తి చేసారు. మానవ జీవితంలోని చివరి అంఖంలో ప్రతి ఒక్కరికి వెంట వచ్చే కీర్తి, ప్రతిష్టలు వారు చేసిన మంచి పనులు, ధాన ధర్మాలు జీవితంలో మిగిలపోతాయని వారు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు దాతలు నగదు, వస్తువులు, బట్టలు విరాళంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త అంబాల ప్రభు, కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య, మమత, నాగరాజు, సొల్లు బాబు, లింగయ్య, అయిలయ్య, బాలవికాస ప్రతినిధులు యండి ఖాజీబీ, లీలావతి, రజిత, సులోచనలు పాల్గొనగా అనాథ వృద్ధులు దుస్తులు, నిత్యవసర వస్తువులు, ట్రంకు బాక్సు అందజేసి వృద్ధులకు భోజన వసతి కల్పించారు.

## ఐదవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి గురుకుల ప్రవేశాల కోసం ఎస్సీ, ఎస్టీ, బిసి పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారి ఎం.మంజూల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు జనవరి 6, 2024 వరకు ఆన్లైన్లో వంద రూపాయల రుసుము చెల్లించి, దరఖాస్తు చేసుకోవాలని, ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11, 2024న నిర్వహించనున్నట్లు, ఇతర వివరాలకు వెబ్సైట్ను చూడాలని ఆమె తెలిపారు.

# గంజాయి, మత్తు పదార్థాల పట్ల అవగాహన సదస్సు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



గంజాయి, మత్తు పదార్థాల పట్ల కళాశాల విద్యార్థులకు ఎస్ఐ విజయేందర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్న వయస్సులోనే ఆల్కహాల్, డ్రగ్స్‌కు అలవాటు పడితే మానసిక ఎదుగుదల మందగించి దేనిపైనా ఆసక్తి ఉండకుండా చిరాకు పడుతూ పిచ్చిగా ప్రవర్తిస్తారని అన్నారు. యువత దేశ సంపద అని, గంజాయి, డ్రగ్స్ కారణంగా నిర్వీర్యమయ్యే అవకాశం ఉందని అన్నారు. డ్రగ్స్ ఉపయోగించడం వలన ఆరోగ్యపరంగా నష్టపోవడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడుతాయని, తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలని తుడిచేసి, వారి క్షోభకు కారకులు అవుతున్నారని, యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని, డ్రగ్స్, గంజాయికి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎవరైనా గంజాయి అమ్మితే ఉపేక్షించేది లేదని, కఠిన శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. గంజాయి అమ్మేవారి పట్ల తగిన సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, యువత గంజాయి అమ్ముతూ పట్టుబడితే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులని తీవ్ర నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జగదీష్, ఎస్ఐ విజయేందర్, ఎస్ఐ వినీత, పోలీస్ సిబ్బంది, కళాశాల టీచర్స్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అవినీతి అంతం కావాలంటే సిఐటియుని గెలిపించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో అవినీతి అంతం కావాలంటే గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్‌ఎంప్లాయిస్ యూనియన్‌ను గెలిపించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ కార్మికులను కోరారు. జిడికె 11a గనిపై గురువారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కార్మికులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు అయిన, క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత లేదని, వస్తువులు పెట్టుకోవడానికి లాకర్లు లేక చెట్ల కింద సైకిల్ షెడ్ల కింద కార్మికులు పెట్టెలు పెట్టుకోవడం బాధాకరమని అన్నారు. ప్రతి కార్మికునికి లాకర్ సదుపాయం కల్పించాలని కోరారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం సిఐటియుతోనే సాధ్యమని, ఈ సారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రాజమౌళి, అన్నం శ్రీనివాస్, మండే శ్రీనివాస్, మేదరి



సారయ్య, ఆసరి మహేష్, నామని భిక్షపతి, రఘువరన్, గజేందర్, దాసరి సురేష్ తదితరులున్నారు.

# ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త.



పాఠశాల పిల్లలు పాఠ్యాంశాలను ఇష్టపడి చదివితేనే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని శ్రీరాంపూర్ ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి సిరిమల్ల మహేష్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి జగదీశ్వర్ అనే విశ్రాంత గణిత ఉపాధ్యాయుడు తన తల్లి గంగిశెట్టి మధురమ్మ జ్ఞాపకార్థం గురువారం మండలంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు 215 మందికి పరీక్ష ప్యాడ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి సిరిమల్ల మహేష్ చేతుల మీదుగా వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి, శ్రీరాంపూర్, కూనారం, కేజీబివి, ఆదర్శ పాఠశాల, ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎల్.సత్యనారాయణ రావు, నరెడ్ల సునీత, ఎస్.మహేష్, ఎ.శ్రీదేవి, శ్రీనివాస్, ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ జిల్లా అధ్యాపకుల సంఘం అధ్యక్షులుగా జగన్

చందుర్తి, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ, ఎస్టీ లెక్చరర్ల (అధ్యాపకుల) సంఘం అధ్యక్షులుగా పోలేపాక జగన్ ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎస్సీ, ఎస్టీ అధ్యాపక సంఘం ఎన్నికల్లో జగన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి రవి అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన జగన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన జగన్‌ను చందుర్తి కళాశాల అధ్యాపకులు అభినందించారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎస్ఎఫ్ఐ జిల్లా 3వ మహాసభలు ఈ నెల 19, 20 తేదీలో జరిగాయి. ఈ మహా సభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్య క్షులు శనిగరపు రజనీ కాంత్ హాజరయ్యారు. ఈ మహాసభల్లో భాగంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమి టీలో 15 మందిని ఎన్నిక చేశారు. ఇందులో ప్రధానంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్‌లు, ఉపాధ్యక్షులుగా ఎరుకల సాగర్ ఎన్నికయ్యారు.

# బడీడు పిల్లలు బడిలోనే ఉండాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యాశాఖలో పని చేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌ల ఆధ్వర్యంలో బడి బయటి పిల్లలను బడిలో చేర్పించేందుకు సర్వే జరుగుతుందని పెద్దపల్లి క్లస్టర్ సిఆర్‌పి బాలసాని వెంకటేశం తెలిపారు. ఇందులో భాగంగా గురువారం పెద్దపల్లి బందారికుంటకు చెందిన తల్లిదండ్రులు లేక, చదువుకు దూరమైన ఎండి.సాధిక్ పాషాను గుర్తించి, రంగంపల్లిలోని అర్బన్ రెసిడెన్సీ పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. గత వారం రోజులుగా జరుగుతున్న సర్వేలో 8 మందిని గుర్తించి, ఆరుగురిని ఆయా పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని, మిగతా విద్యార్థులతోపాటు వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి, ఉన్నతాధికారుల సహకారంతో వారిని కూడా పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు.

# పెద్దపల్లి వార్త

# హైకోర్టు తీర్పు గని కార్మికుల విజయం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఎన్నికలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు గని కార్మికుల విజయమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు అన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల కోసం ఏడాదిగా జరుపుతున్న న్యాయ పోరాటానికి ఈ రోజు విజయం దక్కిందని, ఇది గని కార్మికుల విజయమని అభివర్ణిస్తూ ఉన్నత న్యాయస్థానానికి ధన్యవాదాలు తెలిపారు. దీక్షతో ముందుకు సాగుతున్న చారిత్రాత్మకమైన సంఘమైన ఎఐటియుసి గెలిస్తేనే కంపెనీ రక్షణ, కార్మికుల హక్కుల పరిరక్షణ సాధ్యమని అన్నారు. ఈ సారి జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుపైన అధిక సంఖ్యలో ఓట్లు వేసి భారీ మెజారిటీతో ఎఐటియుసిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైవి.రావు, రంగు శ్రీనివాస్, బోగ సతీష్‌బాబు, ఎస్.వెంకట రెడ్డి, సిద్ధమల్ల రాజు, మానాల శ్రీనివాస్, కె.శ్రీనివాస రావు, ఎవిఎస్ ప్రకాష్, కన్నం లక్ష్మీనారాయణ, పెరుమాండ్ల రమేష్ గౌడ్, సిపిఐ నాయకులు గౌతం గోవర్ధన్, కనకరాజు, తాళ్లపల్లి మల్లయ్య తదితరులున్నారు.

# ఐఎన్‌టియుసిని భారీ మెజారిటీతో గెలిపించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ సారి జరిగే సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో గడియారం గుర్తుకు ఓటు వేసి ఐఎన్‌టియుసిని భారీ మెజారిటీతో గెలిపించాలని యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరారు. సింగరేణి ఆర్జీ 1 ఓసిపి 5లో గురువారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కెసిఆర్‌పైకి చూడ కొట్లాడుతూ పార్లమెంట్‌లో మోడీ ప్రవేశ పెట్టిన అనేక చట్టాలు ఎంఎండిఆర్ యాక్ట్‌కు, నోట్ల రద్దుకు, జిఎస్‌టి అమలుకు, రైతు చట్టాలకు మద్దతు ఇస్తూ స్వలాభంకోసం ఆలోచి స్తూ రాష్ట్ర ప్రయోజనాలను తుంగలోకి తొక్కాడని, అలాగే సింగరేణికి రావాల్సిన 29వేల కోట్లను విడుదల చేయలేదని అన్నారు. కేడర్ స్కీం సరికావాలన్న, స్లైడేలు గతంలోలాగా అమలు కావా లన్న, మారుపేర్ల సవరణలు, మెరుగైన జీత భత్యాలు రావాలన్న, చివరగా సింగరేణి బ్రతకలాంటే అనుభవం ఉన్న నాయకత్వం ఐఎన్‌టియుసిని గెలిపించాలని కోరారు. నాయకులు ధర్మపురి, ఆరెపల్లి శ్రీనివాస్, ఎట్టం క్రిష్ణ, బూర జగన్, నీరటి సాగర్, గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీని వాస్, ఉడుత నాగరాజు, దేవేంద్ర చారి, పోలు మహేష్‌బాబు తదితరులున్నారు.

# ఎల్ఓసి అందజేత

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి మండల కేంద్రానికి జి.పుష్ప చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 2.50లక్షల రూపాయల ఎల్ఓసిని గురువారం అందజేశారు. చికిత్స కోసం ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందజేయాలని మంత్రి శ్రీధర్‌బాబును కోరగా, సిఎం సహాయ నిధి నుంచి ఆయన 2.50లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించగా, ఈ ఎల్ఓసిని బాధితురాలి భర్త జి.శంకర్‌కు అందజేశారు.

# ఎస్ఎస్సీలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

**గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి రామారావు కోరారు. మండలంలోని అయోధ్యా పురం ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులతో ఆయన మాట్లా డుతూ పలు సూచనలు చేసారు. గత సంవ త్సరం ఈ పాఠశాల నుండి ఎస్ఎస్‌సి ఉత్తీర్ణత శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం ఎస్ఎస్‌సిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, అందులో కనీసం ఇద్దరు విద్యార్థులైనా 10 జిపిఎ సాధించేలా వారిని సిద్ధం చేయాలని కోరారు. ఇప్పటి నుండే ఎస్ఎస్‌సి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి అన్ని సబ్జక్టులలో వారిని నిష్ణా తులను చేయాలని సూచించారు. అయోధ్యా పురం హైస్కూల్‌ను ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రంగా నిర్వహిస్తున్న క్రమంలో ప్రాంగణంలో అందుబాటులో ఉన్న కనీస మౌళిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న అల్పాహారం, మధ్యాహ్నభోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన కార్మికులతో మాట్లాడిన డిఇఒ ప్రభుత్వం జారీ చేసిన మెనూను ప్రతి రోజు పాటించాలని సూచించారు. పాఠశాల నుండి విద్యార్థులు వెళ్లిపోయినప్పటికీ వారు మీ సేవలను ఎప్పటికి గుర్తుంచుకుంటా



న్నారు. ఉపాధ్యాయ సిబ్బంది కూడా ప్రతిరోజు మధ్యాహ్న భోజన ప్రక్రియను పర్యవేక్షిస్తూ మెనూ ఖచ్చితంగా పాటించేలా చూడాలని సూచించారు. డిఇఒ వెంట ఎసిజిఇ శ్రీరాములు పాఠశాల సందర్శనలో పాల్గొనగా ఇంచార్జి హెచ్ఎం మహ్మద్ షాహిద్ పాఠశాల నిర్వహణ గురించి వివరించారు.

# క్రషర్ పేలుళ్లపై ప్రజల ఆందోళన



**చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్**

**గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
మండలంలోని నెక్కొండ రోడ్డులో అయోధ్యా పురం గ్రామ సమీపంలోని బోడగుట్ట వద్ద నిర్వహిస్తున్న ఓ స్టోన్ క్రషర్‌లో చేపడుతున్న బాంబ్ బ్లాస్టింగులపై ఆ పరిసర గ్రామాలకు చెందిన వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రషర్‌లో చేపడుతున్న భారీ పేలుళ్ల కారణంగా గుట్ట పరిసరాల్లో ఉన్న పంటపొలాల్లో రాళ్లు ఎగిరిపడి పంటలు ధ్వంసమవుతున్నాయని, దుమ్ము పేరుకుపోతున్నదని ఆరోపిస్తున్నారు. అదేవిధంగా క్రషర్‌కు సమీపంలో ఉన్న గాజులగట్టు దాని శివారులోని కొన్ని తండాల్లోని ఇళ్లు బాంబు బ్లాస్టింగుల ధాటికి గోడలు, శ్లాబులు పగుళ్లు చూపుతున్నాయని ఆరోపిస్తు న్నారు. క్రషర్ నిర్వహణకు గుట్టపై పేలుళ్లు జరుపుతున్నప్పటికీ అప్పుడప్పుడు చోటు చేసుకుంటున్న భారీ పేలుళ్లు ప్రజలను కలవం పెడుతున్నాయి. గతంలో ఆగస్టు మాసంలో ఈ క్రషర్‌లో జరుగుతున్న పేలుళ్లపై పరిసర రైతులు, గాజులగట్టు గ్రామస్తులు క్రషర్ వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఆ తర్వాత రెండు రోజులకు ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసారు. దీనిపై మైనింగ్ అధికారులు క్రషర్‌ను సందర్శించి విచారణ కూడా చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. అయినప్పటికీ పేలుళ్లు అదే విధంగా చేపడుతున్నారని, ఈనెల 20 రాత్రి సమయంలో జరిగిన భారీ పేలుడు కారణంగా పంట చేలలో రాళ్లు ఎగిరి పడ్డాయని, కొందరి ఇళ్ల గోడలకు పగుళ్లు చూపాయని ఆరోపిస్తూ అదేరాత్రి కొంతమంది క్రషర్ వద్ద ఆందోళనకు దిగగా అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని శాంతపరిచారు. దీనిపై గురువారం గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేసిన క్రమంలో క్రషర్‌ను సందర్శించిన ఎస్ఐ అక్కడి పరిస్థితులపై ఆరా తీసినట్లు తెలిసింది. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా క్రషర్‌లో చేపడుతున్న బ్లాస్టింగ్‌లను నియంత్రించాలని, అధికారులు దీనిపై తగిన చర్యలు చేపట్టాలని పలువురు గాజులగట్టు గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# అంగన్వాడీ సేవలు సక్రమంగా అందించాలి

**గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా తమ కేంద్రాల ద్వారా అన్ని రకాల సేవలను సక్రమంగా లబ్ధిదారులకు అందించాలని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి నిలోఫర్‌అజ్మీ ఆదేశించారు. మండలంలోని భూపతిపేట, కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ప్రాజెక్టు అధికారిణి సందర్శించి అక్కడ లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి వాటి నిర్వహణతీరును సమీక్షించారు. పూర్వ ప్రాథమిక విద్యను కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఏ విధంగా అందిస్తున్నది పరిశీలించారు. ఆటపాటల ద్వారా చిన్నారులను పూర్వ ప్రాథమిక విద్యవైపు ఆకర్షించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులుగా నమోదై ఉన్న



చిన్నారుల శారీరక పెరుగుదలతో పాటు వారి బరువు, జబ్బల చుట్టుకొలతలను పరిశీలించిన సిడిపిఒ ప్రతినెల వీటిని అమలు చేస్తున్న తీరును రికార్డుల పరిశీలన ద్వారా క్రాస్‌చెక్ చేసారు. పెరుగుదల పర్యవేక్షణ కార్డులను కూడా నిరంతరం నిర్వహిస్తున్నారా లేదా అని కూడా పరిశీలించారు. ఆరోగ్యలక్ష్మి కింద కేంద్రంలో వండిపెట్టే పోషకాహార పదార్థాల నాణ్యతను కూడా సిడిపిఒ ఈ సందర్భంగా పరిశీలించారు. పోషకాహారం అందించేందుకు కేంద్రాలకు సరఫరా చేస్తున్న సామాగ్రి వినియోగాన్ని స్టాకు రిజిష్టర్ల తనిఖీ ద్వారా పరిశీలించారు. కేంద్రాల సందర్శన అనంతరం సదరు వివరాలను సిడిపిఒ నిలోఫర్‌అజ్మీ స్థానిక విలేకరులకు తెలిపారు.

## హమాలీ కార్మికులకు కొత్త రేట్లు నిర్ణయించాలి




**కేసముద్రం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
కేసముద్రం వ్యవసాయమార్కెట్‌లో పని చేస్తున్న హమాలీ కూలి, బండి హమాలీలు ట్రేడింగ్ కంపెనీలకు సంబంధించిన వ్యాపారుల తో రేట్ల విషయంలో కుదుర్చుకున్న ఒప్పందం గడువు పూర్తవుతు న్నందున నూతన రేట్ల నిర్ణ యానికి చర్యలు చేపట్టాలని ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న కోరారు. ఈమేరకు గురువారం మార్కెట్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌కు ఏఐసిటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అంద జేసారు. గత సంవత్సరం కుదుర్చుకున్న రేట్ల ఒప్పంద గడువు ఈనెల 31తో ముగియనుందని, తిరిగి నూతన రేట్లను నిర్ణయించి 2024 జనవరి 1 నుండి వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు మార్కెట్ చైర్మన్, మార్కెట్ అధికారులు మధ్యవర్తిత్వం చేపట్టి నూతనరేట్ల అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దిశగా చర్యలు లేని పక్షంలో సరుకుల లోడింగ్, ట్రేడింగ్ కంపెనీలలో పనులను నిలిపివేస్తామని తెలిపారు. మార్కెట్ కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చిన వారిలో కూలి హమాలీ, బండి హమాలీ కార్మికులు వేల్పుల వెంకన్న, సముద్రాల మల్లయ్య, సురేష్, వీరన్న, లక్ష్మణ్, బిచ్చు, వీరస్వామి, శ్రీనివాసరెడ్డి, కిషన్, ఎఐకెఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యుడు జాటోతు బిచ్చానాయక్ ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు విరాళం అందజేత

**గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి తమవంతుగా మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చల్ల శ్రీనివాస్‌రెడ్డి (వరంగల్) తనయుడు చల్ల సుభాష్ రూ.50వేల ఆర్థికసాయమందించారు. పాఠశాలలో నమోదై ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధన చేసేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు పోను మరో ఇద్దరు విద్యా వాలంటీర్లను నియమించి తరగతులు బోధిస్తున్నారు. కాగా వారికి ప్రతి నెల వేతనాలు ఇచ్చేందుకు బ్రాహ్మణపల్లి సర్పంచ్ పూనెం యాకయ్య, గ్రామానికి చెందిన పింగిలి మల్లారెడ్డి, బుడిగె సతీష్‌గౌడ్ తదితరులు కూడా తమవంతు సాయమందిస్తున్నారు. కాగా చల్ల సుభాష్ కూడా స్థానిక పృథ్వీ యూత్‌క్లబ్ అధ్యక్షుడు ముత్యం శ్రీనివాస్‌తో కలిసి గురువారం ఆ పాఠశాల హెచ్ఎం నాంపెల్లి మల్లయ్యకు రూ.50వేలు అందజేసారు. ఈ సందర్భంగా హెచ్ఎం మల్లయ్య మాట్లాడుతూ పాఠశాలకు చేయూతనిస్తూ విరాళాన్ని అందజేసిన చల్ల సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో 1 నుండి 5 తరగతుల వరకు 62 మంది విద్యార్థులు ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్నారని, పాఠశాలకు కేటాయించిన ఇద్దరు ఉపాధ్యాయులతో పాటు మరో ఉపాధ్యాయుడిని డిప్యుటేషన్ ఇచ్చారని, తరగతుల నిర్వహణకు పూర్తిస్థాయిలో బోధనా సిబ్బంది సర్దుబాటు కాని పరిస్థితిలో మరో ఇద్దరు విద్యావలంటీర్లను కూడా నియమించి తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారి వేతనాల చెల్లింపుల కొరకు సహకరిస్తున్న వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సర్వాయిపాపన్న పోస్టల్‌స్టాంపు విడుదలపై హర్షం

**గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
గౌడజాతి ముద్దుబిడ్డ, పోరాట యోధుడు దివంగత సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ లాంటి బహుజన నాయకుడిని గుర్తించి ఆయన పేరుతో కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంపు రిలీజ్ చేయడం పట్ల సర్వాయి పాపన్నగౌడ్ గీతకార్మిక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కామగాని యాదగిరిగౌడ్ హర్షం వ్యక్తం చేసారు. పాపన్నగౌడ్ తన కాలంలో గీతకార్మికుల పట్ల కొనసాగుతున్న దోపిడిని అడ్డుకునేందుకు 1200 మంది సైన్యాన్ని తయారు చేసుకొని భువనగిరి గుట్టపై స్వంతంగా కోట నిర్మించుకొని అప్పటి నవాబురాజులపైన యుద్ధం ప్రకటించాడని, గీతాకార్మికుల విముక్తికి కృషి చేసాడని అలాంటి మహా పోరాట యోధుడికి గుర్తింపునిస్తూ మోడీ ప్రభుత్వం పోస్టల్ స్టాంపు ఆవిష్కరించడం ఎంతో సంతోషకరమన్నారు. గౌడజాతి పక్షాన ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు యాదగిరి ప్రకటించారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాల కొరకు అర్హత కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని నర్సంపేట సోషల్ వేల్ఫేర్ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 18 నుండి జనవరి 6, 2024 వరకు విద్యార్థులు రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2023-24లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని గురుకుల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడుతుందన్నారు. గురుకుల పాఠశాలలో సీటు సాధించుటకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

### భారత్‌బంద్‌కు పిలుపునిచ్చిన మావోయిస్టులు

**ప్రభాతవార్త- బాలసముద్రం:**
మావోయి ఇస్టులు రేపు భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. దీంతో పోలీసులు తెలంగాణ చత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టారు. దండ కారణ్యాన్ని భద్రత బలగాలతో జల్లెడ పడుతున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రేపు ఇచ్చిన తాము ఇచ్చిన భారత్ బంద్ పిలుపుని విజయవంతం చేయాలంటూ కరపత్రాలను మావోయిస్టులు వదిలి వెళ్లారు. అయితే మావోయిస్టుల డిమాండ్స్‌పై ఇంకా ఎలాంటి సమాచారం రాలేదు

# పార్లమెంట్ సభ్యుల సస్పెన్షన్‌ను ఖండిస్తున్నాం

## : సిపిఎం జిల్లా కార్యదర్శి జహాంగీర్

<u>*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*</u>

పార్లమెంట్‌లో భద్రతా లోపం వల్ల అగంతకులు బిజెపి ఎంపీ సహకారంతో పార్లమెంట్‌లోకి ప్రవేశించి బీబత్సవం సృష్టించడం వల్ల పార్లమెంట్ భద్రతకే భంగం కలిగిందని దీని మీద అధికార పార్టీని సమాదానం చెప్పాలని ప్రశ్నించిన పార్లమెంట్ సభ్యులు 143 మందిని సస్పెన్షన్ చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నామని, వామపక్షాల పక్షాన ఈ నెల 22న జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ తెలిపారు. గురువారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా అధికార పార్టీ ఎంపీ దీనికి సహకరించడం రాజ్యాంగ విదలువలను హరించడమేనన్నారు. దీనిపై ప్రధాని మోడీ స్పష్టమైన సమాదానం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టే నిరసన కార్యక్రమాలను ప్రజలను సమీకరించి విజయవంతంగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో




జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, పట్టణ కార్యదర్శి బండారు నర్సింహా, గడ్డం వెంకటేశం, దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, గోశిక స్వామి, చేకూరి ఈదయ్య, గోశిక కరుణాకర్, ఉష్కాగుల రమేష్‌గౌడ్, ఉష్కాగుల శ్రీను, ఎర్ర ఊషయ్య, ఎండి.ఖయ్యూం తదితరులున్నారు.

# ప్రభుత్వ విద్యా రంగాన్ని పటిష్టవంతం చేయాలి

<u>*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త*</u>



విద్యా రంగాన్ని మరింత పటిష్టవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బూక్యా సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సంస్థాన్ నారాయణ పురంలో పలు తండాల్లో మధ్యాహ్నమే పాఠశాలలకు తాళాలు వేయడం, వీధుల్లో ఆట ఆడుతున్న విద్యార్థులతో వారి భవిష్యత్తు బూడిద పాలౌతుందని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కొరవడిందన్నారు. ఉపాధ్యాయుల పనితీరు, అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా పలు పాఠశాలలు మూత పడ్డాయని ఆయన ఆరోపించారు. ఇందుకు బాధ్యులైన ఉపాధ్యాయులు, అధికారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను మరింతల బలోపేతం చేయాలని కోరారు. ఈ కారక్రమంలో లంబాడి హక్కుల పోరాట నాయకులు ధిరావత్ రవి నాయక్, ఎంపిటిసి శ్రీహరి, శేఖర్, శ్రీనివాస్, కొర్ర దేవ, సర్పంచు జగన్, ఉప సర్పంచు మహేష్, ఉపేందర్, ఈశ్వర్, సునిత,

# అయ్యప్ప భక్తులకు అన్నదానం

<u>*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*</u>

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం కర్ణ శ్రీనివాసరావు-జనేలి దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఇంగ్లాండ్‌లో స్థిర పడ్డామని, అయ్యప్ప భక్తులకు తమవంతు సహాయంగా దీక్ష చేసే భక్తులకు సహాయం చేయాలన్న లక్ష్యంతో తాను మాల ధరించి అయ్యప్ప భక్తులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు. నిత్య దీపారాధన కోసం అయ్యప్ప ఆలయానికి గోశిక రాజేందర్ కుటుంబ సభ్యులతో కలిసి ఏడాది పాటు దీపారాధన నూనెను అందించారన్నారు. ఆలయ కమిటీ పక్షాన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, గోశిక రాజేందర్, బొడ్డు రాజేందర్‌రెడ్డి,



పెద్దగోని రమేష్‌గౌడ్, అంతటి రాము, జిల్లా చంద్రం, ఉష్కాగుల నాగరాజు, సుక్క సుదర్శన్, పల్చం రాజేష్, మాదని సంపత్, జిట్ట శివకృష్ణ, రామనగోని మహేష్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి అర్థిక సహాయం అందజేత

<u>*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 21:*</u>



హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన షేక్ మైబెల్లి కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందడంతో గ్రామ యువకులు కుటుంబ సభ్యులకు గురువారం అర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా గ్రామ యువకులు , పెద్దలు, ప్రజలు స్వచ్ఛదంగా సహాకరించి చందగా వసూలు చేసిన 71,223 రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేసి గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అంజాద్‌ఖాన్, ఈగల కొండల్, అనుముల సాయి తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 21:** హాలియా మున్సిపాలిటీలోని లక్ష్మినర్సింహా గార్డెన్స్‌లో నిడమనూరు మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన కట్టెబోయిన రవికుమార్‌యాదవ్ కుమార్తె సౌమ్యశివప్రసాద్‌ల వివాహాంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన వధూవరులను అయన అశీర్వదించారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీలు పురుషోత్తం, సుందర్‌రెడ్డి, గోన విష్ణువర్ధన్ రావు, కెవీ రామారావు, ఉన్నం సత్యనారాయణ, పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్, జానయ్యగౌడ్, దొరేపల్లి వెంకటేశ్వర్లు, జలీల్, అబ్దుల్ హాలీం, అంజాద్‌ఖాన్, షేక్ జానీ, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 23న గడ్డిపల్లి కెవికెలో వ్యవసాయ ప్రదర్శన

<u>*గరిడేపల్లి,డిసెంబర్ 21 ప్రభాతవార్త*</u>

గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞానకేంద్రంలో ఈనెల 23 శనివారం రోజు కిసాన్‌మేళా,వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కెవికె ఇన్‌చార్జ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి.నరేష్ గురువారం విలేకరులకు తెలిపారు. ఈసందర్భంగా ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శనలు ని ర్వహిస్తారని తెలిపారు. ఈప్రదర్శనలో రైతులు, కంపెనీలు తమ ఉత్పత్తులను స్టాల్స్‌లో ప్రదర్శించ వచ్చన్నారు. దీనిలో భాగంగా వ్యవసాయానికి సంబంధించిన అంశాలపై నమూనాల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆధునిక వ్యవసాయం పద్ధతులపైన,యంత్రాల ప్రదర్శన,జిల్లాలో పండించే పంటలలో అధిక దిగుబడి కి సలహాలు,సూచనలు అందిస్తారని,అధిక సాంద్రత ప్రత్తి సాగుపై రైతులతో చర్చాగోష్ఠిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం, దక్షిణ తెలంగాణ మండలం అసోసియేట్ డైరక్టర్ ఆఫ్ రీసెర్చ్ పాలెం డాక్టర్ ఎం.మల్లారెడ్డి, కాటన్ ప్రాజెక్టు నోడల్ అధికారి డాక్టర్ ఎస్.ఉషారాణి, కలుపు యాజమాన్య శాస్త్రవేత్త డాక్టర్ ఎం.పద్మజతో పాటు కెవికె శాస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వి నియోగం చేసుకోవాలని పెద్ద రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి సీడీపీవో పద్మావతి

<u>*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 21:*</u>



అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్దులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. గురువారం ప్రాజెక్టు అనుముల పరిధిలోని కస్తూర్భా గాంధీ పాఠశాలలో బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో, పోషణ అభియాన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా న్యూట్రిషన్ వివరాలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేశారు. అదే విధంగా రక్తహీనత రాకుండా రాగిజావలాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అమ్మాయిల అభివృద్ధికి అటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యాచారాలు, బాల్య వివాహాలు నిర్లక్షరాస్యత పై బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌వో హైమావతి, కస్తూర్భా గాంధీ పాఠశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎంపిఎల్ స్టీల్ పరిశ్రమ విస్తరణకు అనుమతులివ్వొద్దు

బైకాని నాగరాజు యాదవ్



**చిట్యాల రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామశివారులో ఉన్న ఎంపిఎల్ స్టీల్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వొద్దని కోరుతూ వెలిమినేడు గ్రామానికి చెందిన గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘం అధ్యక్షుడు బైకాని నాగరాజు యాదవ్ గురువారం జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ పరిశ్రమ వల్ల వెలిమినేడుతో పాటుగా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, జీవాలు పరిశ్రమ నుంచి వెలువడే పొగ, దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, అనారోగ్యపాలపాలై ఇబ్బందులు పడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. పరిశ్రమ విస్తరణ పేరుతో వచ్చే నెల 19న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల శ్రీశైలం, దుర్గం లింగస్వామి, మద్యపురం శ్రీశైలం, దేశబోయిన వెంకటేశ్, బైకాని స్వామి, పెంబల మల్లేష్, దోటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అహంకారంతో తప్పుడు మాటలు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు సహించరు

## కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు దొంగరి గోవర్ధన్

*తుంగతుర్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

అహంకారంతో తప్పుడు మాటలు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు సహించరని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు దొంగరి గోవర్ధన్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి నివాసంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తిరుమలగిరి బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమె ్మల్యే గాదరి కిషోర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలుపై చేసిన అహంకారపూరిత మాటలను తక్షణమే వెనక్కు తీసుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ హెచ్చరించారు. గడిచిన పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులమైయంగా మార్చారన్నారు. తన చట్టూ తిరుగుతున్న పార్టీ నాయకులే తన ఓటమికి కారకులయ్యారనని తెలుసుకో లేకపోవడం అతని మూర్ఖత్వమన్నారు. నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 52వేల మెజార్టీతో మందుల సామేల్‌ను గెలిపించినట్లు



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ అనురాధకిషన్‌రావు, రాహుల్, ఓరుగంటి సత్యనారాయణ, పెండం రామ్మూర్తి, రాంబాబుయాదవ్, అజయ్‌కుమార్, కొండరాజు, ముత్యాల వెంకన్న, గంగరాజుయాదవ్, వెంకన్న, అక్కినపల్లి, రాములు, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గాలను ఎంచుకోవాలి

*పెద్దవూర, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గాలను ఎంచుకోవాలని ఇండియా లిట్రసీ ప్రాజెక్టు అధినేత మన్మోహన్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూరలో జరిగిన ఇండియా లిట్రసీ ప్రాజెక్టు వారు నిర్వహిస్తున్న కేరియర్ ఎవర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా పిల్లల భవిష్యత్తును ఉద్దేశించి వాళ్ల ఉన్నత శిఖరాలను ఎలా చేరుకోవాలి, ఎటువంటి మార్గాలను ఎంచుకోవాలి, వాటిలో ఎన్ని మార్గాలు ఉంటాయో వాటి ఎటువంటి మార్గాలను ఎంచుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఎంఈఓ తరి రాము, జడ్పీహెచ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శైలజ పాల్గొనడం జరిగింది.

# సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుగా ఎంపికైన దావ శైలజ శ్రీనివాస్

*చింతపల్లి ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకురాలు, మాజీ సర్పంచ్ దావ శైలజ శ్రీ నివాస్ సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ ్యులుగా నియమితు లై య్యారు. బీజేపీ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం తన భర్త దావ శ్రీనివాసులు ప్రస్తుతం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అ ధికార ప్రతినిధిగా క్రియాశీల రా జ కీ య ా ల లో పనిచేస్తున్నారు. మధ్య తరగతి కుటుంబంలో జన్మించి సాధారణ జీవితం గడుపుతూ నేటి రాజకీయాలకు ఆదర్శంగా నిలుస్తున్న దావ శైలజ శ్రీనివాస్ ఎన్నికను రాజకీయాలకతీతంగా పలువురు అభినందించారు.

# ఈనెల 23న మండల సర్వసభ్య సమీక్ష సమావేశం

*వేములపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

ఈనెల 23న వేములపల్లి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ అవిరెండ్ల జానయ ్య తెలిపారు. ఎంపిపి పుట్టల సునీతకృపయ్య అధ్యక్షతన శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి గౌరవ ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, మండలానికి చెందిన ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు. మండలంలోని వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు తమ శాఖలకు సంబందించిన పూర్తి సమాచారంతో సకాలంలో హాజరై సర్వసభ్య సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సమసమాజ స్థాపనే హిందుస్తాన్ సమసమాజ్ పార్టీ ధ్యేయం

*తుంగతుర్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

సమసమాజ స్థాపనే హిందుస్థాన్ సమసమాజ్ పార్టీ ధ్యేయమని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు హజారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కడం లేదన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ తరపున అభ్యర్థులను నిలబెడతామని ప్రజలు పార్టీని ఆశీర్వదించాలని కోరారు.

# మృతుడి భిక్షపతి కుటుంబానికి ఆర్థిక సహకారం

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఉగ్గే భిక్షపతి కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌ల చేతుల మీదుగా రూ.10వేలు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు సారగండ్ల నరేష్ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, సీపీఎం కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, రంగ శ్రీను, గూడపూరి స్వామి, లోడి మహేష్, పైళ్ళ రాజు, కమిటికారి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకలకు బీజేపీ మద్దతు

*చింతపల్లి ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కబ్జాలను ధైర్యంగా వెలుగులోకి తీసుకొస్తున్న మీడియా, పత్రిక మిత్రులకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దావ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులతో చేతులు కలిపి ఇష్టానుసారంగా భూ రికార్డులను తారుమారు చేసిన సంఘటనలు చింతపల్లి మండలంలో కోకొల్లలుగా జరిగాయి. ముఖ్యంగా చింతపల్లి మండలంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మండల రెవెన్యూ అధికారుల అండదండలతో భూకబ్జాలు చేయడం జరిగిందని ఆయన దుయ్యబట్టారు. ఇట్టి విషయమైన స్థానిక ప్రజల సంబంధిత అధికారులకు, జిల్లా కలెక్టర్‌లకు పలుమార్లు విన్నవించిన కూడా అధికార బలంతో ప్రతిపక్ష నాయకులను బెదిరింపులకు గురిచేసి పత్రికా విలేకరుల గొంత నొక్కడం చూస్తుంటే ఆశ్చర్యం వేసిందని చింతపల్లి మండలంలో జరుగుతున్న అక్రమ భూకబ్జాదారుల అంతు చూసేదాకా భారతీయ జనతా పార్టీ తరపున రాజీలేని పోరాటం చేస్తామని, దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టే సమస్యలేదని, భూ కబ్జా విషయమై సంపూర్ణ విచారణ జరిపించి ప్రభుత్వ భూములను కాపాడాలని, త్వరలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శిని, కేంద్ర అధికారులను కలవనున్నట్టు ఆయన తెలిపారు. అధికారం కోసం అక్రమంగా డబ్బులు సంపాదించి ఎన్నికలలో పోటీ చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్తారని, పేదవాడికి రాజ్యాధికారం రావాలంటే ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలతో ఉన్న రాజకీయ పార్టీలకు చమరగీతం పాడాలని, రాబోయే స్థానిక ఎన్నికలో పార్టీలకతీతంగా ప్రజలు ప్రశ్నించే గొంతులకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్

*తుర్కపల్లి,ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో గల దుర్గమ్మ తల్లి ఆలయంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్పంచ్ గాడిపెల్లి

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రావణ్ కుమార్, చిన్న గౌరాయపల్లి ఉపసర్పంచ్ గంజి పాండురంగం విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం ఆహార పదార్థాలను సర్పంచ్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు రోజు పెట్టే మధ్యాహ్న భోజనం ఆహార పదార్థాల మెనూ వాటి రుచులను ఎలా ఉన్నాయని అడగగా చాలా బాగున్నాయని సంతృప్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాధవరెడ్డికి టీచర్ల బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మంథని డంపింగ్ యార్డును ఖానాపూర్‌కు తరలించవద్దు

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

మంథని మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును ఖానాపూర్ గ్రామానికి తరలించవద్దని కోరుతూ సర్పంచ్ పుట్ట శంకరమ్మ ఆధ్వర్యంలో గురువారం ఆర్ డి వో వినతిపత్రం అందించారు. మంథని మున్సిపల్ డంపింగ్ యార్డును ఖానాపూర్ గ్రామానికి తరలించటంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే సమస్యలు వస్తాయని డంపింగ్ యార్డును ఏరా ్పటు చేసే ప్రాంత రుద్రపాదాల క్షేత్రం, వేల్పులమ్మ, సమ్మక్క సారలమ్మ గద్దెలు ఉన్నాయని అదేవిధంగా గోదావరినది తీరానికి వచ్చే భక్తులకు అసౌకర్యంగా ఉంటుందని డంపింగ్ యార్డును తరలించే ప్రాంతం స్మశానవాటికకు కేటాయించిందని దీనితో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మంథని మల్లేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతాదారులు తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

## కెడిసిసి బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్

*మంథని రూరల్- ప్రభాతవార్త*

సహకార బ్యాంకులోని ఖాతాదారులు తప్పని సరిగా తమ ఖాతాలను ఆధార్‌కు అనుసంధానం చేసుకోవాలని మంథని కెడిసిసి బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ అన్నారు. గురువారం మండలంలోని వెంకటాపూర్, స్వర్ణపల్లి గ్రామాల్లో మంథని కెడిసిసి బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత నగదు రహిత లావాదేవాలపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ పథకానికి ఆధార్ లింకు అవుతుందని బ్యాంకు ఖాతాలను ఆధార్ అనుసంధానం చేసుకోవాలన్నారు. సహకార బ్యాంకు ద్వార రైతులకు కెసిసి, ఫిషరిస్, అనిమల్ హస్బండరీస్ అన్ని రకాల రుణాలు అందిస్తున్నామని ఆయన అన్నారు. పిఎంజెజెబివై రూ.436, పిఎంఎస్‌బివై రూ. 20 చెల్లించి భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌న సీనియర్ సిటిజన్లకు 7.75శాతం వడ్డీ



కల్పిస్తున్నామన్నారు. బ్యాంకు ద్వార ఇస్తున్న రుణాలను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరక్టర్లు గడ్డం పోచం, సిరిమర్తి ఓదెలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

# పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు శుక్రవారం హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదివే 215 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్(రిటైర్డ్ టీచర్) ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదూ పంపిణీ చేశారు. ఇందులో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ పెగడపల్లిలో 30 మంది విద్యార్థులకు,జడ్.పి.హెచ్.ఎస్ కాల్వశ్రీరాంపూర్‌లో 30 మంది విద్యార్థులకు,కేజీబీవీ కాల్వశ్రీరాంపూర్‌లో 40 మంది విద్యార్థులకు, జడ్పీహెచ్ఎస్ కూనవరంలో 30 మంది విద్యార్థులకు,తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్‌లో 85 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజయ్య మాట్లాడుతూ తల్లి పేరు నా ట్రస్ట్ ఏర్పాటు చేసి సమాజంలోని పేదలకు సేవ చేయడం,ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు కూడా బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని,భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని సమాజంలోని పేదలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్టీల్




ప్లేట్లు ఇవ్వడము,పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం జాతీయ గణిత దినోత్సవం,జాతీయ సైన్స్ దినోత్సవం రోజులలో టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందించడం లాంటి కార్యక్రమాలు గత 15 సంవత్సరాలు నుండి చేస్తున్నట్లు తెలిపారు. మండల్ నోడల్ అధికారి మహేష్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థులు చదివినచో మంచి జిపిఎస్ సాధించవచ్చు అని,తల్లిదండ్రులకు గురువులకు వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గాలను ఎంచుకోవాలి

*పెద్దపూర, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*



విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గాలను ఎంచుకోవాలని ఇండియా లిట్రసీ ప్రాజెక్టు అధినేత మన్మోహన్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దపూరలో జరిగిన ఇండియా లిట్రసీ ప్రాజెక్టు వారు నిర్వహిస్తున్న కేరియర్ ఎవర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా పిల్లల భవిష్యత్తును ఉద్దేశించి వాళ్ల ఉన్నత శిఖరాలను ఎలా చేరుకోవాలి, ఎటువంటి మార్గాలను ఎంచుకోవాలి, వాటిలో ఎన్ని మార్గాలు ఉంటాయో వాటి ఎటువంటి మార్గాలను ఎంచుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరి రాము, జడ్పీహెచ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శైలజ పాల్గొనడం జరిగింది.

# గరుడ ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో ఉన్న గరుడా ఆంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 23 శనివారం నుండి 25 సోమవారం వరకు నవగ్రహాల ధ్వజస్తంభ శిఖర ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని ఆంజనేయస్వామి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నారు.

# మంథని వార్త



# విద్యుత్‌ను ఆదా చేయటం ద్వార దేశం అభివృద్ధి చెందుతుంది

*మంథని - ప్రభాతవార్త*



విద్యుత్‌ను ఆదా చేయటం ద్వార దేశం అభివృద్ధి పథంలోకి దూసుకెలుతుందని తెలంగాణ స్టేట్ రెడ్కో కరీంనగర్ జిల్లా మేనేజర్ పరమాచారి అన్నారు. గురువారం మంథని బాలికల పాఠశాలలో నిర్వహించిన జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంధనాన్ని పొదుపు చేయాలని అది మన అందరి భాద్యత అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్కో ఎడిఈ లక్ష్మికాంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమలతతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాగేశ్వరీలో "ఫ్రెషర్స్" సంబరాలు

*తిమ్మాపూర్ ప్రభాతవార్త:*

మండలంలోని రామకృష్ణకాలనీలో గలవాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో యం.సీ.ఏ సీనియర్ విద్యార్డులు మొదటి సంవత్సరం విద్యార్డులకు ఆల్‌గోరిజా-2కె23 పేరుతో స్వాగతోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల జనరల్ సెక్రేటరీ డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక కారణంగాప్రపంచం ఒక చిన్న గ్రామంగా మారిందని,విద్యార్డులు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునే మార్గం సుగమం అయిందని విద్యార్డులు కృత్రిమమేథస్సు మెషిన్ లర్నింగ్ వంటి అనేక అంశాలలో నైపుణ్యాలను పెంచుకొని అత్యున్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్డులు చేసిన డ్యాన్స్‌లు,నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రకాశ్ రెడ్డి,వినోద్,ప్రిన్సిపాల్ సీ.హేచ్ శ్రీనివాస్,వి.బాపూజీ అద్యాపకులు విద్యార్డులు తదితరులు పాల్గోన్నారు.

# అంతర్ విశ్వవిద్యాలయాల హాకీ పోటీలకు శ్రీచైతన్య విద్యార్థి

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*



మండలంలోని ఎల్ యం డి కాలనీలో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ ద్వితీయ సంవత్సరం ఈసీఈ విభాగానికి చెందిన టి. రాజ్‌కుమార్ ఎంపికైనట్లు శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. జవహార్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంత అంతర్ విశ్వవిద్యాలయాల హాకీ ఛాంపీయన్ షిప్ కు నిర్వహించిన ఆటల పోటీలలో విశేష ప్రతిభ కనబర్చి తమిళనాడులో ఈ నెల 24 నుంచి 30 వరకు జరిగే హాకీ పోటీలకు ఎంపికైనట్లు గాచైర్మన్ రమేష్ తెలిపారు. రాజ్‌కుమార్ కు ట్రాక్ సూట్ అందించి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్.నరేష్ కుమార్,పారువెల్లరామారావు,గొంటి రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## యాసంగి పంటకు సాగునీటిని విడుదల చేయండి

**- అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** మంథని డివిజన్‌లోని మంథని, ముత్తారం మండలాల్లో రైతులకు యాసంగి పంటకు అవసరమైయ్యే విధంగా సాగునీటిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. గురువారం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే ఆయన ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముత్తారం మండలం లోని లక్కారం రిజర్వాయర్ నుండి 2టిఎంసి నీటి నుండి మంథని, ముత్తారం మండలాల రైతులకు యాసంగిలో వరిపంట వేసుకోవటానికి నీటిని విడుదల చేయాలని ఆయన ఆదేశించారు.



## జిల్లా కలెక్టర్‌ని కలిసి ధన్యవాదాలు తెలిపిన మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ జరుగుతున్న అవినీతి అక్రమాలపైన చేసిన ఫిర్యాదుకు స్పందించి ఇకపైన నగరపాలక సంస్థ పరిధిలో చేసిన పనులను అన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్‌లో కాకుండా ఆఫ్ లైన్‌లో అధికారులు క్షేత్రస్థాయిలో పనులను సమగ్రంగా పరిశీలించిన తరువాతనే ఎంబీలు రికార్డు చెయ్యాలని ఆదేశాలలు జారీ చేసినందుకు మాజీ సర్దార్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతిలు జిల్లా కలెక్టర్‌ని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ పనుల మీద నిర్లక్ష్యంగా వ్యవహరించి కాంట్రాక్టర్‌లతో కుమ్మకైన అవినీతికి పాల్పడి నిభందనలను తుంగలో తొక్కిన అధికారులపైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.



## సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఈ నెల 23న స్థానిక జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, వివిధ విభాగాల అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని, స్టేడియంలో వివిధ కళాకృతులతో తీర్చిదిద్దుతున్నామని, సభలో అందరికీ అనుకూలంగా బ్యారికేడ్స్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సభ వేదికను స్టీల్ పైపులతో ప్రత్యేక అలంకరణ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సారి జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఎజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, ఏరియా ఇంజనీర్ రాంమ్మూర్తి, డిజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ మదన్ మోహన్, అభిలాష్, పర్సనల్ మెనేజర్ కిరణ బాబు, బంగారు సారంగపాణి, శ్రావణ్, వీరారెడ్డి తదితరులున్నారు.




### సుందరగిరి వేంకటేశ్వర ఆలయంలో..

## వైకుంఠ ఏకదశి వేళ ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీవేంకటేశ్వర ఆలయంలో ఈ నెల 23వ తేదీ శనివారం రోజున వైకుంఠ ఏకదశిని పురస్కరించుకొని స్వామి వారిని ఉత్తర ద్వారం గుండ దర్శనం చేసుకోవటానికి ఆలయంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. స్వామి వారి దర్శనం నిమిత్తం తరలి వచ్చే భక్తులకు అన్న ప్రసాద వితరణతో బాటు మంచి నీటి సౌకర్యాలు ఏర్పాటుచేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్నప్పుడు అండగా ఉన్నా.. నేడు అండగా ఉంటా

**- మాజీ మంత్రి ఈటల రాజేందర్**

**వీణవంక, ప్రభాత వార్త:** నేను అధికారంలో ఉన్నప్పుడు మీకు అండగా ఉన్నానని, ఓడిన నేను మీకు అండగా ఉంటానని మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ నాయకులు, కార్యకర్తలకు భరోసా కల్పించారు. గురువారం వీణవంక మండలం దేశాయిపల్లి ఫంక్షన్ హాల్ లో మండల బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరగగా దీనికి ముఖ్య అతిధిగా ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఘు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, మాజీ విండో చైర్మన్ పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఓటమి తీరుపై పలు కారణాలతో అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం ఈటల మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నన్ను ఓడించాలని పగబట్టాడు, ఈ నియోజకవర్గం చైతన్యం కల్గిన ప్రాంతం, ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఏర్పాటుకు కరీంనగర్ గుండెకాయ ఐతే హుజురాబాద్ దానిని కాపాడిన గడ్డ అని కొనియాడారు. ఈ ప్రాంత ప్రజలు ఏనాడు ఓట్లకు డబ్బులు అడగలేదు, నా అభివృద్ధితో పాటు అప్యాయత పలకరింపుతో పాటు నా మీద ఉన్న అభిమానంతో 20 సంవత్సరాలు అధికారంలో కొనసాగామని అన్నారు. ఎన్నికల్లో గెలుస్తాం, ఓడుతాం కానీ రాష్ట్రంలో, ప్రజల్లో అత్యధిక ప్రేమను కలిగిన ఏకైక వ్యక్తినని కొనియాడారు. కార్యకర్తలు పరస్పర అపోహాలు చేరకూడదని అన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు మీరంతా ఐక్యతతో పనిచేయాలని, రాష్ట్రంలో ప్రతి ప్రాంతానికి సుపరిచితుడు, బిజెపి అధిష్టానం ఆదేశానుసారం ఎక్కడి నుండైనా పోటి చేయవచ్చని అన్నారు. ఎప్పటి లాగా మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జడ్‌పిటిసి శ్రీరామ్ శ్యాం, జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు, జిల్లా నేతలు నర్సింహ రాజు, నరేష్, మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, సర్పంచులు గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, మ్యాకల ఎల్లారెడ్డి, బొబ్బల విజయ రెడ్డి, మండల నేతలు ఉడుత కుమార్, తిప్పని సమ్మయ్య, ఐలవేని కుమార్, కొలిపాక తిరుమల్, రాజారం, ఆలేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో బిఆర్ఎస్ దుకాణం బంద్

మొదటి పేజీ తరువాయి...

మొత్తం మీద ఇటీవల రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సింగరేణి కాలరీస్ సంస్థ విస్తరించున్న ఆరు జిల్లాలోని 11 అసెంబ్లీ నియోజక వర్గాలలో ఒక్క నియోజక వర్గంలో కూడా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి గెలవకపోవడం ఈ ఎన్నికలలో పోటీ చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఇచ్చిన తీర్పు టిబిజికెఎస్ సంఘానికి కార్మికులు ఇస్తారని అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. సింగరేణిలో కూడా 11 డివిజన్లు ఉన్నాయి. ఇందులో సింగరేణి మొత్తంలో 39832 కార్మికులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. కార్మికులు బిఆర్ఎస్ పార్టీకి ఇచ్చిన విధమైన తీర్పు ఇస్తారని అంఛనాలు వేసి రాష్ట్ర అగ్ర నాయకత్వం కూడా ఎన్నికలలో పోటీ చేయడానికి నిరాసక్తతగా ఉన్నట్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. సింగరేణి కాలరీస్‌లో తెలంగాణ ఉద్యమంతో పుట్టిన టిబిజికెఎస్ రాష్ట్రంలో అధికారం కొల్పోయిన వెంటనే సింగరేణిలో రెండు పర్యాయాలు వరుసగా విజయాలు సాధించిన టిబిజికెఎస్ యూనియన్ ఏకంగా ఎన్నికలలో పోటీ చేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి అంటే సామాన్య కార్మికులు కూడా ఆశ్చర్యానికి గురవుతున్నారు.



